జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 8 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 275 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



## చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!

- రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే
- దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం
- బంగాల్, అసోం, త్రిపురల్లో చొరబాటుదారులు పెరిగేందుకు కాంగ్రెస్ సహకారం
- బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్లను పంపించేస్తాం
- స్పష్టం చేసిన అమిత్ షా

2

## రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు
# ఎస్ఐపీబీ ఆమోదం

- క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలి
- ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యనికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలి



2

**అమరావతి**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం - మిగతా3లో

## రుషికొండ భవనాల వినియోగంపై
# సబ్ కమిటీ నివేదిక సిద్ధం



- సీఎం ఆదేశాల మేరకు తుది నిర్ణయం
- సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయంలో రుషికొండ భవనాల వినియోగంపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- ప్యాలెస్‌ను ప్రజల సందర్శనతో పాటు, ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు

**అమరావతి**

విశాఖ రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను ఎలా ఉపయోగంలోకి తేవాలన్న అంశంపై మంత్రివర్గ ఉపసంఘం మరోసారి చర్చలు జరిపింది. రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ అధ్యయన తుది నివేదిక సిద్ధం చేసింది. సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయంలో సబ్ కమిటీ 5వ సారి భేటీ అయింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా వీరాంజనేయస్వామి వర్చువల్‌గా భేటీకి హాజరయ్యారు. గత 4 భేటీల్లో తీసుకున్న - మిగతా3లో



## రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం ఘాటు విమర్శలు

- తీవ్ర పరుష పదజాలంతో?!
- రేవంత్ రెడ్డికి కేరళ సీఎం విజయన్ కౌంటర్
- సీఎం హోదాలో అలా మాట్లాడొచ్చా అని విజయన్ ప్రశ్న

2

## బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు

- పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని రాజ్‌నాథ్ ఎద్దేవా
- రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్
- "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు

2



## జల సంరక్షణకు ప్రజల్లోనూ
# చైతన్యం కలిగించాలి

- 100 రోజుల స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం
- భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి**

జల సంరక్షణకు ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై మంగళవారం కానూరులోని ఏపీఎస్ఐఆర్డీ భవన్ లో నిర్వహించిన వర్క్ షాపులో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. నీరు ఎక్కడుంటే అక్కడ అభివద్ధి బాగుంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానం మెరుగవడానికి గోదావరి, కష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే జీవనాధారం. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా దేశంలో - మిగతా3లో



## స్లీపర్ బస్సుల్లోనే ఎక్కువ అగ్ని ప్రమాదాలు

- అవసరమైతే రద్దు చేస్తాం?
- స్లీపర్ బస్సులు రద్దు చేయాలని కేంద్రానికి లేఖ
- జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్‌గన్‌ల కోసం రూ.40 కోట్లు
- 300 కి.మీ దాటితే ఇద్దరు డ్రైవర్లు

3

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు



- మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించింది
- సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడంతో 32 లక్షల పేర్లను తిరిగి జాబితాలో చేర్చింది
- బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కీలక వ్యాఖ్యలు

2



## మతవిశ్వాసం న్యాయ సమీక్షకు అతీతం

- శబరిమలలో మహిళలపై ఆంక్షలను సమర్థించిన కేంద్రం
- శబరిమలలో రుతుస్రావం అయ్యే వయసు గల మహిళల ప్రవేశంపై ఆంక్షలను సమర్థించిన కేంద్ర ప్రభుత్వం
- ఈ మేరకు సుప్రీంకోర్టును తమ వైఖరిని వెల్లడించిన సర్కార్

2



## కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

- ప్రచారానికి చివరి రోజున కావడంతో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం
- కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఏప్రిల్ 9న జరగనున్న పోలింగ్
- మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు
- ఏప్రిల్ 9న అసోంలో పోలింగ్ జరగనుండగా మొత్తం 126 స్థానాల్లో బరిలోకి దిగిన 722 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది

2

# బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు

కోల్‌కతాపై దాడి చేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్?కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఆయన అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని సూచించారు. వారు బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో ఆ దేవుడికే తెలుసని వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వారు ఇప్పుడు బంగాల్?పై కన్నేస్తే, ఈసారి పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి." ఈ క్రమంలోనే 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్? రెండుగా విడిపోయిన విషయాన్ని రాజ్?నాథ్? ప్రస్తావించారు. 1971లో జరిగిన యుద్ధంలో తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచింది. అప్పట్లో పాక్ ఎన్నో పర్యవసానాలు ఎదుర్కొందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్ ఇచ్చారు.

**కేంద్రంపై టీఎంసీ ఫైర్?**

మరోవైపు ఈ ఘటనపై టీఎంసీ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కోల్‌కతాపై దాడి చేస్తామని పాకిస్థాన్



రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బహిరంగంగా బెదిరించడాన్ని ఖండించే ధైర్యం లేదని ఆరోపించింది. ఎన్నికల సభలో మాట్లాడిన ఎంపీ అభిషేక్ బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "56 అంగుళాల ఛాతీ గల ప్రధానమంత్రి, ఆయన హోం మంత్రి ఓట్ల ప్రచారంలో ఎంతగా మునిగిపోయారంటే బంగాల్‌పై జరుగుతున్న ప్రత్యక్ష దురాక్రమణ బెదిరింపులకు స్పందించడానికి వారికి సమయం లేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించారు. అయినా భారత యూనియన్‌లోని ఒక రాష్ట్రంపై, సార్వభౌమాధికారంపై జరిగిన ఈ ఘోరమైన దాడిని ఖండించే ధైర్యాన్ని నరేంద్ర మోదీకీ, అమిత్ షా గానీ లేదు. వారికి బంగాల్ ప్రజల ప్రాణాలు ఏమాత్రం లెక్కలేనట్టుగా ఉన్నాయి. వీరిద్దరు చాలా పిరికివాళ్లు. వారికి కనీసం కొద్దిపాటి ధైర్యం ఉన్నా, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్‌కు, భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వాలి. నరేంద్ర మోదీకి ఆ ధైర్యం ఉందా? అమిత్ షాకు ఆ ధైర్యం ఉందా? రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ ధైర్యం ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

**పాకిస్థాన్ రక్షణ మంత్రి పిచ్చి ప్రేలాపనలు**

కాగా కొద్ది రోజుల క్రితం భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరుపారేసుకున్నారు. భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పిచ్చి ప్రేలాపనలు చేశారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ అక్కసు వెళ్లగక్కారు. అయితే, తన వాదనలకు బలం చేకూర్చేలా ఖవాజా, ఎటువంటి ఆధారాలూ ఇవ్వకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఈ హెచ్చరికలపై ఖవాజా ఇప్పటికే తన అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం ఘటన జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తమపై జరిగే దాడులను తిప్పికొడతామని ఖవాజా మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు.

# చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!

అసోం ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై విమర్శల వర్షం కురిపించారు. అసోంను చొరబాటుదారుల ఆధిపత్య ప్రాంతంగా మారనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అసోంలోని పథర్‌కండిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా, ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను. అసోంను చొరబాటుదారుల అడ్డాగా మారనివ్వం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం విపక్షాలు ఇన్నాళ్లు చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా ఉన్నాయి. ఇప్పటికే చొరబాటుదారులను గుర్తించాం. బీజేపీ అధికారంలోకి రాగానే వారిని ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం."

**చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!**

'సీఏఏ గురించి మాట్లాడినప్పుడల్లా కాంగ్రెస్? అడ్డుకుంటోంది. కుట్రపూరితంగా ఈ ప్రాంతాన్ని చొరబాటుదారుల జోన్‌గా మార్చాలని వారు చూశారు. 1950 నాటి వలసదారుల బహిష్కరణ చట్టాన్ని రద్దు చేసి, 1983లో ఐఎండీటీ చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా చొరబాటుదారులకు రక్షణ కల్పించారు. అసోం, బంగాల్, త్రిపురల్లో బీజేపీ-ఎన్?డీఏ ప్రభుత్వాలు ఉంటేనే ఈ అక్రమ చొరబాటులు పూర్తిగా ఆగుతాయి. తద్వారా స్థానికులకు ఉద్యోగాలు, రేషన్?, జీవనోపాధి కలుగుతాయి' అని అమిత్? షా అన్నారు.

**మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహం**

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల గుజరాత్‌ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించడాన్ని



అమిత్ షా తీవ్రంగా ఖండించారు. "దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ బాయి పటేల్?, విక్రమ్ సారాభాయ్, ప్రధాని నరేంద్ర మోదీ లాంటి మహానుభావులను అందించిన గుజరాత్?ను నిరక్షరాస్యులని పిలవడానికి మీకు ఎంత ధైర్యం? ఇలా అన్నందుకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి" అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 'ఆర్?ఎస్?ఎస్?ను, బీజేపీలను పాములు అని, వాటిని చంపాలి' అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. 'ఖర్గే, ఈ వేదికపై వచ్చి చుట్టూ చూడండి. వేలాది మంది బీజేపీ, ఆర్?ఎస్?ఎస్? సభ్యులు మీ ముందే ఉంటారు' అని పేర్కొన్నారు. మరోవైపు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వం చేపట్టినప్పటి నుంచి, ఆ పార్టీ నేతల బహిరంగ ప్రసంగాలు, ప్రమాణాలు పడిపోయాయని షా అన్నారు.

**బంగాల్‌లో పరివర్తన ఖాయం**

ఇక బంగాల్‌లో ఈసారి 'పరివర్తన' (మార్పు) అనివార్యమని అమిత్ షా పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, చొరబాటుదారులందరినీ, వారి దేశాలకు తిరిగి పంపిస్తామని ఆయన ప్రకటించారు. అసోంలోని పాతార్?కండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అసోం బరాక్? వ్యాలీలో కాంగ్రెస్ అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించిందని, తద్వారా శ్రీభూమి, సిల్చార్?, కాచార్ జిల్లాలలో వారి ప్రాబల్యం పెరిగేలా చేసిందని ఆయన ఆరోపించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలులోకి వస్తే, అక్రమ చొరబాటుదారులు ఎవ్వరూ రాష్ట్రంలో ఉండలేరని తెలిసి, కాంగ్రెస్ దానిని వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు. ఇక అసోంలోని 'జాతి' (సమాజం), 'మాటి' (భూమి), 'భేటీ' (పునాది)లను రక్షించడానికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ, ప్రాంతీయ భావాలపై ఆయనకు ఉన్న అవగాహనను అమిత్? షా ప్రశ్నించారు. కరీంగంజ్? పేరును బీజేపీ శ్రీభూమిగా మార్చిందని ఆయన గుర్తు చేస్తూ, ఇటలీ మూలాలు ఉన్నవారికి ఈ పేరు మార్పు ప్రాముఖ్యత గురించి ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ అస్సామీ, బంగాలీ భాషలకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా కల్పించారని ఆయన పేర్కొన్నారు. కాగా, అసోం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 9న ఒకే దశలో జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు 2026 మే 4న వెలువరించనున్నారు.

# కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఆయా రాష్ట్రాల్లో రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 5 గంటల తర్వాత మూగబోయాయి. ప్రచారానికి చివరి రోజున కావడంతో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. కేరళలో ౫ా.ఐ.ఖీ, ఖఐఖీ పరస్పరం విమర్శలు గుప్పించుకున్నాయి. అసోంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రచార హోరు వాడివేడిగా జరిగింది. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ప్రధాన పార్టీల ప్రచారం జోరుగా సాగింది.

**అసోంలో ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం**

అసోం అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ప్రచారం ఆఖరి రోజున ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులను ప్రోత్సహించిందని, రాష్ట్ర అభివృద్ధికి నిరోధకంగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బహుభార్యాత్వాన్ని నిరోధించడానికి ఉమ్మడి పౌరస్మృతి-ఖజజ అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. తమ పాలనలో బాల్య వివాహాలను 84 శాతం తగ్గించామని, మహిళా సాధికారతకు పెద్దపీట వేశామని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు.

మరోవైపు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రతిపక్ష కూటమి తరఫున జోరుగా ప్రచారం చేశారు. బీజేపీ ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని, సీఎం, ఆయన కుటుంబ సభ్యులు భారీ అవినీతికి పాల్పడ్డారని కాంగ్రెస్ ఆరోపించింది. తాము అధికారంలోకి వస్తే మహిళల



కు నగదు సాయం, ఆరోగ్య బీమా, స్థానిక ప్రజలకు భూమి హక్కులు కల్పిస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. ఏప్రిల్ 9న అసోంలో పోలింగ్ జరగనుండగా మొత్తం 126 స్థానాల్లో బరిలోకి దిగిన 722 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. గతంలో పలు విడతలుగా జరిగిన ఎన్నికలకు భిన్నంగా, ఈసారి అసోంలో కేవలం ఒకే దశలో పోలింగ్ జరగనుంది.

**ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్న ప్రధాన పార్టీలు**

కేరళంలో ఇండియా కూటమి, ౫ా.ఐ.ఖీ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నాయి. అభివృద్ధి, అవినీతి అంశాలే లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సందించుకున్నాయి. ఈ ఎన్నికల్లో కేరళలోని 140 స్థానాలకు 883 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1.32 కోట్ల మంది పురుషులు, 1.39 కోట్ల మంది మహిళలు, 273 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. అటు దాదాపు 2.42 లక్షల మందికి పైగా విదేశీ ఓటర్లు ఉన్నారని ఈసీ తెలిపింది. కాగా, ఈ ఎన్నికల్లో ప్రధానంగా ౫ణఖీ, ఖణఖీ, చీణూ కూటముల మధ్య పోటీ నెలకొంది.

**పుదుచ్చేరిలో జోరుగా ప్రధాన పార్టీల ప్రచారం**

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ప్రధాన పార్టీల ప్రచారం జోరుగా సాగింది. పుదుచ్చేరిలోని 30 స్థానాలకు 294 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానంగా ఎన్డీఏ- ఇండియా కూటమికి మధ్య పోటీ నెలకొంది. పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాం ప్రాంతాలలో కలిపి అసెంబ్లీలో ముప్పై సీట్లు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 9,48,977 మంది ఓటర్లు ఉండగా, అందులో 4,45,761 మంది పురుషులు, 5,03,076 మంది మహిళలు, 140 మంది ట్రాన్స్?జెండర్లు ఉన్నారు.

**మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు**

ప్రస్తుతం 5 రాష్ట్రాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహిస్తోంది. తొలి విడతలో కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఏప్రిల్ 9న ఎన్నికలు నిర్వహించనుండగా తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. ఇక బంగాల్‌లో 2 విడతలుగా ఓటింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 23న, రెండో విడత 29న నిర్వహించనున్నారు. ఎన్నికల ఫలితాలను మే 4న వెలువడనున్నాయి.

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు

ఓట్ల తొలగింపుపై బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తర్వాత మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించిందని ఆరోపించారు. ముర్షిదాబాద్, మాల్డా, ఉత్తర దినాజ్‌పూర్ వంటి గణనీయమైన మైనారిటీ జనాభా ఉన్న జిల్లాల్లో ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో పేల మాదిరిగా ఏరివేస్తున్నారని మమతా ఆరోపించారు. అయితే, ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించిన వారి పక్షాన టీఎంసీ న్యాయ పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ విషయంపై తాము సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో దాదాపు 32 లక్షల పేర్లను ఈసీ ఓటరు జాబితాలో తిరిగి చేర్చిందని చెప్పారు. అలాగే, జాబితాలో పేర్లు లేని వారు ట్రైబ్యునల్ ఎదుట హాజరవ్వాలని సూచించారు. నాదియా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. అలాగే, చొరబాట్లపై కేంద్ర వైఖరిని మమతా ప్రశ్నించారు. దేశ సరిహద్దులను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మమత స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్రం, తమ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సహా హక్కులను కాపాడుకునేందుకు బంగాల్ పౌరులంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు బంగాల్ ప్రజల గౌరవాన్ని, గుర్తింపును కాపాడే పోరాటమని అభివర్ణించారు. ఇదిలా ఉండగా, ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం బంగాల్? ఓటర్ల జాబితా నుంచి దాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు. అయితే, రాష్ట్రానికి సంబంధించి తుది జాబితా ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే, ఈ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగిస్తున్నారని మమతా ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన డేటా ప్రకారం, గత ఏడాది అక్టోబర్ చివరి నాటికి గుర్తించిన 7.66 కోట్ల మంది ఓటర్ల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటే, ప్రస్తుతానికి రాష్ట్రంలో జరిగిన మొత్తం తొలగింపుల శాతం 11.85 శాతానికి పైగా ఉన్నాయి. అలాగే, ఎస్?ఐఆర్? ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన మొత్తం తొలగింపుల సంఖ్య 90.83 లక్షలకు పైగా ఉంది. పరిశీలనలో ఉన్న 60.06 లక్షల మంది ఓటర్లలో దాదాపు 27.16 లక్షల మందిని జాబితా నుంచి తొలగించినట్లు ఈసీ గణాంకాలు వెల్లడించాయి.

మరోవైపు, ముస్లిం జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లాలో అత్యధిక తొలగింపులు నమోదైనట్లు గణాంకాలు తెలిపాయి. ఈ జిల్లాలో న్యాయపరమైన పరిశీలనలో ఉన్న 11.01 లక్షల పేర్లలో 4.55 లక్షలకు పైగా పేర్లను జాబితా నుంచి తొలగించారు. దీనితో ఆ జిల్లాలో పరిశీలనలో ఉన్న ఓటర్ల తొలగింపు శాతం సుమారు 41.33 శాతానికి చేరింది. అలాగే, బంగ్లాదేశ్ సరిహద్దులో ఉన్న ఉత్తర 24 పరగణాల జిల్లాలో కూడా గణనీయమైన తొలగింపులు నమోదయ్యాయి. ఇక్కడ పరిశీలనలో ఉన్న 5.91 లక్షల మంది ఓటర్లలో 3.25 లక్షలకు పైగా ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. అలాగే మాల్డా జిల్లాలో న్యాయపరమైన సమీక్షలో ఉన్న 8.28 లక్షల మంది ఓటర్లలో 2.39 లక్షలకు పైగా ఓటర్లను జాబితా నుండి తొలగించారు. అలాగే, న్యాయపరమైన పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం దక్షిణ 24 పరగణాల జిల్లాలో తొలగింపుల సంఖ్య దాదాపు 2.23 లక్షలు, తూర్పు బర్ధమాన్ జిల్లాలో 2.09 లక్షలు, నాదియా జిల్లాలో 2.98 లక్షలుగా నమోదైనట్లు ఎన్నికల సంఘం గణాంకాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చెందిన భవానిపుర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న కోల్‌కతా సౌత్‌లో 28,000 మందికి పైగా ఓటర్లను తొలగించారు. కోల్‌కతా నార్త్‌లో పరిశీలనలో ఉన్న సుమారు 39,000 మంది ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. కాగా, బంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలకు గానూ రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో ఏప్రిల్ 23న 152 స్థానాలకు, మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరగనుంది.

## మతవిశ్వాసం న్యాయ సమీక్షకు అతీతం

శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్రం సమర్థించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసానికి సంబంధించినదని పేర్కొంది. ఈ ఆంక్షలు మత స్వయం ప్రతిపత్తి పరిధిలోకి వస్తాయని, న్యాయ సమీక్ష పరిధికి అతీతమైనవని స్పష్టం చేసింది. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళ ప్రవేశంపై కేంద్రం వైఖరిని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలియజేశారు. "మనం అన్ని మత విశ్వాసాలను గౌరవించాలి. ప్రతీ విషయం గౌరవానికి లేదా శారీరక స్వేచ్ఛకు సంబంధించినది కాదు. నేను ఒక గురుద్వారాకు వెళ్లినప్పుడు నా తలపై ఒక వస్త్రాన్ని కట్టుకుంటాను. అప్పుడు నేను నా గౌరవం, హక్కులు, ఇష్టాలకు భంగం కలిగిందని అనలేను" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనానికి తుషార్ మెహతా వెల్లడించారు. "నరబలి ఒక మతపరమైన ఆచారమని ఎవరైనా వాదించి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద కోర్టును ఆశ్రయిస్తే అది మతపరమైన సంప్రదాయమా లేదా ఆవశ్యకమైన ఆచారామా అని కోర్టు పరిశీలించాల్సిన అవసరం లేదు. ప్రజా భద్రత, నైతికతను నేరుగా ఉల్లంఘిస్తుందనే కారణంతో ఆ పిటిషన్‌ను నేరుగా తిరస్కరించవచ్చు. రాజ్యాంగం మత స్వేచ్ఛను పరిరక్షిస్తుంది. ఎందుకంటే మతాల్లో మెజారిటీ ప్రజల అభిరుచికి సంబంధించిన లౌకిక ప్రమాణాలను సంతృప్తిపరచని నమ్మకాలు, ఆచారాలు, ఆరాధనా రూపాలు ఉండొచ్చు. రాజ్యాంగంలో రాజ్యాంగ నైతికత గురించి కచ్చితంగా నిర్వచించలేదు. మతపరమైన విషయాలు, పవిత్ర గ్రంథాలు, శాస్త్రాలు, గ్రంథాలు మొదలైన వాటిపై న్యాయస్థానానికి పూర్తి అవగాహన ఉండకపోవచ్చు. ప్రతి మతానికి దాని విభిన్న విభాగాలు ఉన్నాయి. ప్రతి విభాగానికి వారి సొంత విశ్వాసంపై నమ్మకం ఉంది" అని తుషార్ మెహతా స్పష్టం చేశారు. అన్ని వయసుల మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతిస్తూ 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్షించాలని తుషార్ మెహతా కోరారు. గుడిలోకి మహిళల ప్రవేశంపై నిషేధం అంటరానితనానికి సమానమని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 17ను ఉల్లంఘిస్తుందని అప్పట్లో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించిందని, ఈ విషయంపై తనకు చాలా అభ్యంతరాలు ఉన్నాయన్నారు. అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఆంక్షలు కేవలం వయసు ఆధారంగా మాత్రమే ఉన్నాయని వెల్లడించారు. అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని పూర్తిగా బహిష్కరించలేదని చెప్పారు. మహిళా దేవతలకు నమస్కరించే ఏకైక సంస్కృతి మనదేనని అన్నారు.

## రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం ఘాటు విమర్శలు

ఎప్పుడూ హుందాగా వ్యవహరించే కేరళ సీఎం విజయన్, తాజాగా తెలంగాణ సీఎం రేవంత్‌పై ఘాటుగా స్పందించారు. ఒకరకంగా చెప్పాలంటే రేవంత్ రెడ్డిని కించపరిచేలా ఉండే మలయాళ పదాలను ఉపయోగించడం కేరళ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఇటీవలే రేవంత్ చేసిన కామెంట్స్ తనను వ్యక్తిగతంగా, రాజకీయంగా కించపరిచేలా ఉన్నాయని భావించిన విజయన్ ఈ మేరకు తీవ్రస్థాయిలో స్పందించినట్లు తెలుస్తోంది. మంగళవారం రోజు కేరళలోని కన్నూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ సమావేశంలో విజయన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, తనపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను కేరళ ముఖ్యమంత్రి తప్పుపట్టారు. మలయాళం భాషలోని పరుష పదజాలంతో సీఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి లాంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రేవంత్ ప్రసంగాల్లో ఇంతటి దారుణమైన భాషను ఉపయోగించొచ్చా అంటూ విజయన్ ఫైర్ అయ్యారు. సీఎం స్థాయి పదవికి తగిన ప్రమాణాలను రేవంత్ పాటిస్తున్నారా లేదా అని ఆయన ప్రశ్నించారు. కేరళ ఎన్నికల చివరి దశ ప్రచార కార్యక్రమాల హడావిడి కారణంగా రేవంత్ వ్యాఖ్యలపై స్పందించేందుకు తనకు సరిపడా సమయం లేదన్నారు. రేవంత్ రెడ్డి చేసిన అన్ని వ్యాఖ్యలపై త్వరలోనే సరైన సమయంలో స్పందిస్తానని విజయన్ వెల్లడించారు. ఒక ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన కనీస మర్యాదను ఇచ్చారా లేదా అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలని రేవంత్‌కు ఆయన సూచించారు. 'దశ మోనే రేవంత' అనేది మలయాళం భాషలో వ్యంగ్య విమర్శలకు ప్రయోగించే పదం. ఇటీవలే 'నీ పో మోనే విజయ' (నీ పని అయిపోయింది. ఇక వెళ్లు విజయన్) అని సీఎం రేవంత్ విమర్శించారు. దీనికి ఇప్పుడు విజయన్ పరుష పదజాలంతో కౌంటర్ ఇచ్చారు. కేరళ ప్రజలంతా మళ్లీ సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని సీఎం విజయన్ అన్నారు. 2021 ఎన్నికల నాటి కంటే ఎక్కువ అసెంబ్లీ సీట్లతో ఈసారి అధికారంలోకి వస్తామని విశ్వాసం వెలిబుచ్చారు. అన్నిచోట్లా కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమికి ప్రజా తిరస్కరణే ఎదురవుతోందని ఆయన పేర్కొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం





ఆరోగ్యమే నిజమైన సంపద

ప్రజా చైతన్య సేవా సంఘం సంస్థ

**రాయచోటి ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** ప్రపంచం ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య సేవా సంఘం సంస్థ ఆధ్వర్యంలో యుపిహెచ్సి ఎస్ ఎన్ కాలనీ, కొత్తపల్లి, వాల్మీకిస్ట్రీట్ , గాలివీడు పీహెచ్ సీ, టి. సుండుపల్లి పీహెచ్ సీ హాస్పిటల్స్ అక్కడి మెడికల్ ఆఫీసర్స్ మరియు స్టాఫ్ తో కలసి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకున్నాము.ప్రజల ను ఉద్దేశించి ఆరోగ్య విషయాలు పైన ఈ మీటింగ్స్ నందు అక్కడి మెడికల్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది డాక్టర్స్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇక్కడున్న ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహనా, ఆచరణలో ఉండేలా ప్రతి ఫ్యామిలీ కేరింగ్ తీసుకొని ఉండాలి ఈరోజు లో "ఆరోగ్యమే మహాభాగ్యం – ఆరోగ్యకరమైన అలవాట్లతో, దృఢ సంకల్పంతో శక్తివంతమైన జీవితాన్ని గడుపుదాం."ఆరోగ్యమే నిజమైన సంపద" "ముందుగా మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోండి, తర్వాత మిగిలిన పనులన్నీ చేయండి"ప్రతి రోజు వ్యాయామం – ఆనందమయ జీవనం.మంచి ఆరోగ్యం – సంపూర్ణ జీవితశీ"ఆరోగ్యమైన శరీరం, ప్రశాంతమైన మనసు.మంచి ఆహారం, మంచి ఆలోచనలు, కలిగి ఉండాలి అని తెలిపారు ఆరోగ్య విషయాలు పైన కొన్ని స్లోగన్స్ లతో ప్రెవేన్షన్ యూనిట్ స్టాఫ్ పలకడం జరిగింది.ఆరోగ్యమే సంపద.ఆరోగ్యమే ఆనందం.ఆరోగ్యమే జయం.ఆరోగ్యమే మహాభాగ్యం, అని ఈరోజు లలో ఆరోగ్యం పట్ల అవగాహనా ప్రజలకు చాలా అవసరం ఆరోగ్యం లేని మనిషి జీవితంలో ఏది సాధించలేడు అని ప్రజలకు అవగాహనా చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన్ కుమార్ మనోజ్ కుమార్, నవీన్ కుమార్, దిలీప్ కుమార్, ఫర్హానా అబ్దుల్ జాఫర్ యూపీహెచ్ సి, పీహెచ్ సి నుండి స్టాఫ్ ప్రజా చైతన్య సేవ సంఘశీ ఓ ఆర్ డబ్ల్యు ఎస్ సుహాసిని, సి విజయలక్ష్మి, అలేఖ్య, చంద్రకళ, అంజనమ్మ లు మల్లికా, అంజమ్మ, జయలక్ష్మి, వరలక్ష్మి అనిత, వెంకటలక్ష్మి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయం తనిఖీ..

వివరాలు తెలుసుకుంటున్న గ్రంథాలయ చైర్మన్ నాగేంద్ర ...



**చాగలమర్రి,ఏప్రిల్ 7( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ శాఖ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మంగళవారం చాగలమర్రి శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని పాఠకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలకు పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. నామీద నమ్మకం ఉంచి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అభివృద్ధి చేయుటకు తన వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రారంభం నుండి చాగలమర్రి శాఖ గ్రంథాలయం అద్దె భవనాల్లో ఉంటూ అనేక ఇబ్బందులకు గురవుతున్నా రని, పాఠకులనుంచి ఆళ్లగడ్డ శాసనసభ్యులకు విన్నవించడం జరిగిందన్నారు. ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న గ్రంథాలయం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో నిర్మించిన నూతన శాఖ గ్రంథాలయానికి సాధ్యమైనంత తొందరగా అక్కడికి తరలించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో గ్రంథాలయ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నామన్నారు. సుమారు 15 కోట్ల రూపాయలు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయాలకు రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పాఠకులకు, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు కూడా అందుబాటులో ఉంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈయన వెంట గ్రంథాలయ జిల్లా సెక్రెటరీ ప్రకాష్, ఏ ఈ హరి, చాగలమర్రి శాఖ గ్రంథాలయ ఉద్యోగి రామచంద్రుడు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి పై సిఎం తో జిల్లాఇంచార్జ్ మంత్రివర్యులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఎంజీ ఆర్

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**పాతపట్నం నియోజక వర్గ సమగ్ర అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు తో జిల్లా మంత్రివర్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు, మరియు సహచర ఎమ్మెల్యేల తో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ స్థాయి సమీక్షా సమావేశంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న కీలక సాగునీటి ప్రాజెక్టులు, వైద్య, విద్యా రంగాల అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి కి ఆయన వివరణాత్మ క నివేదికను అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి వర్యులు కింజరాపు రామ్ మోహన్ నాయుడు పాల్గొన్నారు.పాతపట్నం నియోజకవర్గ సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం కొరకు సీది, కోసమల, మజ్జిగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు నిధుల కొరకు విన్నపం చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ వైద్య సేవలు మరింత చేరువగా పాతపట్నం సీహెసి ని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే గారు కోరారు. భగీరథపురం నుండి హిరమండలం ఎంపీడీవో ఆఫీస్ వరకు నూతన బ్రిడ్జ్ కావాలని కోరిన ఎమ్మెల్యే ఎంజీఆర్ యువతకు సాంకేతిక విద్య కొరకు నియోజకవర్గంలో కొత్తగా పాలిటెక్నిక్ మరియు ఐటిఐ కళాశాలల ఏర్పాటుకు ప్రతిపాదన చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ వంశధార నిర్వాసితులకు న్యాయం



పర్యాటక రంగ అభివృద్ధి మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు రిజర్వాయర్ టూరిజంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు అయిన పాతపట్నం మండలంలోని సీది, మెలియాపుట్టి మండలంలోని కోసమల,హిరమండలంలోని మజ్జిగూడెం,లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.వైద్యం పరంగా ప్రస్తుతం ఉన్న 50 పడకల పాతపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం ద్వారా 75 గ్రామాలకు చెందిన 90 వేల మందికి మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు నియోజకవర్గయువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు 180 సీట్ల సామర్థ్యం గల పాలిటెక్నిక్ కళాశాలను మరియు ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఇందుకు 3 ఎకరాల భూమి అందుబాటులో ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వంశ ధారసమస్యలు, హిరమండలం రిజర్వాయర్ నిర్వాసితులకు రావలసిన



పెండింగ్ పరిహారం, ఇళ్ల స్థలాల కేటాయింపు మరియు గతంలో నమోదైన కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు.టూరిజం ఐటిడిఏ వంశధార రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం ద్వారా ఉపాధి కల్పించాలని, అలాగే మెలియాపుట్టిలో ఐటిడిఏకార్యకలాపాలను బలోపేతం చేసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సీఎం గారిని కోరారుదీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## రాధాకృష్ణ కళ్యాణ మండపం నిజమైన వారసులు ఎవరనేది కోర్టే తేలుస్తుంది



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)**బద్వేల్ పట్టణంలో గత కొన్ని రోజులుగా రాధాకృష్ణ కళ్యాణ మండపం విషయంలో జరుగుతున్న వివాదాలపై రాధాకృష్ణ సోదరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశాన్ని కళ్యాణ మండపం నిర్మించిన దివంగత రాధాకృష్ణ సోదరి రామాయణపు కృష్ణకుమారి మరియు వారి అడ్వకేట్ పివిఎన్ ప్రసాద్, హరి ప్రసాద్ లు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధాకృష్ణ కళ్యాణ మండపం నిజమైన వారసులు ఎవరనేది న్యాయపరంగా కోర్టే తేలుస్తుందని కోర్టు మీద నమ్మకంతో మేము నమ్మకంగా ఉన్నామని, రాధాకృష్ణ దగ్గర సెక్యూరిటీ గార్డులు వాచ్మెన్లుగా పని చేస్తే ఆస్తులు సంక్రమిస్తాయా అని వారు ప్రశ్నించారు, మా ఉమ్మడి ఆస్తి అని ఈ వివాదం కోర్టులో ఉంది కనుక సమన్వయం పాటిస్తున్నామని న్యాయం గెలుస్తుందని నమ్మకంతో ఉన్నామని వారు తగిన ఆధారాలను కొన్నింటిని మీడియాకు వివరించారు, సమస్యను పక్కదారి పట్టించాలని వారే దాడులు చేస్తూ వారిపై దాడులు జరిగినట్లుగా ప్రచారం చేస్తున్నారని కొంతమంది అక్రమంగా ఆస్తిని పొందాలని మరి కొంతమంది ఈ విషయాన్ని వివాదంలోకి నెట్టి గందరగోల పరిస్థితులు నెలపకొలుపు తున్నారని నిజం కోర్టులోనే తేల్చుకుంటామని వారన్నారు.

# స్లీపర్ బస్సుల్లోనే ఎక్కువ అగ్ని ప్రమాదాలు

ప్రజా రవాణా వాహనాల్లో ప్రమాదాల నివారణకు ఇకపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదాల కారణాలను విశ్లేషించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. చట్టాలను అడ్డం పెట్టుకుని తప్పులు చేసే ప్రైవేటు ట్రావెల్స్?పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా రవాణా బస్సుల్లో ప్రమాదాల నివారణపై హోంమంత్రి వంగలపూడి అనిత, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.రవాణా, పోలీస్, ఫైర్?సేఫ్టీ అధికారులతో సమావేశమై బస్సుల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు మార్గనిర్దేశం చేశారు. స్లీపర్ బస్సుల వల్లే ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో స్లీపర్ బస్సులను రద్దు చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అవసరమైతే తప్పకుండా స్లీపర్ బస్సులను రద్దు చేస్తామని అన్నారు. అతివేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్?గన్?లు ఏర్పాటు చేసేందుకు రూ.40 కోట్లు నిధులు కేటాయించామని, త్వరలో టెండర్లు పిలువనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**ఇతర రాష్ట్ర వాహనాలే ఎక్కువ**

కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చితే రాష్ట్రంలో టాక్సేషన్ ఎక్కువగా ఉందని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వాహనాలు ఎక్కువగా తిరుగుతున్నాయన్నారు. త్వరలో రాష్ట్రంలో తిరిగే బస్సుల్లో సీట్లపై విధించే పన్నును తగ్గించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 300 కిలోమీటర్ల పైనా నడిచే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లను తప్పక నియమించేలా చర్యలు ఉంటాయన్నారు. బస్సులు కచ్చితంగా నిర్ణీత సమయవేళలు పాటించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. బస్సులు సమయ పాలన పాటించకుండా అతివేగంగా వెళ్తే అలాంటి వాటిని నగర శివారులోని నిలిపివేసేలా చర్యలు చేపడతామన్నారు. కర్నూలు, మార్కాపురం, మారేడుమిల్లిలో



ట్రావెల్స్? ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని మంత్రి రాం ప్రసాద్? రెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

"ఇటీవల కాలంలో ప్రజా రవాణా వాహనాల్లో ప్రమాదాలు ఎక్కువయ్యాయి. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయో కారణాలను మొదట తెలుసుకొని అసంతరం చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే స్లీపర్? బస్సులను రద్దు చేయాలని కేంద్రానికి లేఖ రాశాం. అవసరమైనప్పుడు వాటిని రద్దు చేస్తాం. అతివేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్?గన్?లు ఏర్పాటు చేసేందుకు రూ.40 కోట్లు నిధులు కేటాయించాం. త్వరలో టెండర్లు పిలుస్తాం".
– మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి

ప్రైవేట్ ట్రావెల్స్ ప్రమాదాలు : గత నెల మార్కాపురం జిల్లా రాయవరం వద్ద ఒక ప్రైవేట్? బస్సు లారీని ఢీకొని దగ్ధం అయిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంతో 14 మంది ప్రాణాలను కోల్పోయారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. సెల్ఫ్ మోటార్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ట్రావెల్స్ బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం నుంచి అందరూ క్షేమంగా బయటపడ్డారు. గత డిసెంబర్?లో చింతూరు – మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రైవేట్? బస్సు అదుపుతప్పి కొండ అంచులో ఎత్తుగా ఉన్న ప్రాంతాన్ని ఢీకొట్టి రోడ్డు పక్కనున్న లోయ వైపు దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది దుర్మరణం చెందారు. ఇలా ఎన్నో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటన్నిటి దృష్ట్యా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

## రుషికొండ భవనాల వినియోగంపై సబ్ కమిటీ నివేదిక సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలపై చర్చించిన మంత్రులు, తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదికను సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి.

**సంస్థలకు అవకాశం:**

రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం హిల్ టాప్ పైన 2400 చదరపు మీటర్లు, కొండ కింద మరో 2400 చదరపు మీటర్లు మొత్తంగా 4800 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉన్నట్లు కమిటీ గుర్తించింది. అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా ఏ రకంగా ముందుకు వెళ్లాలన్న దానిపై కమిటీ ఆలోచన చేసింది. ఈ భవనాల నిర్వహణకు తాజ్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా ముందుకు వచ్చే సంస్థలకు కూడా అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేష్ తెలిపారు. 'రుషికొండ పైన ఉన్న భవనాలను ఏ విధంగా వినియోగించాలి, అదనంగా ఏఏ నిర్మాణాలు చేపట్టాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటాం. మొత్తం భవనాల వివరాలు, వాటిని ఎలా వినియోగిస్తే బాగుంటుంది అనే అంశాలపై నివేదిక ఇప్పటికే సిద్ధంగా ఉంది. దాని ప్రకారం ప్రజల సందర్శనానికి అందుబాటులో ఉంచడమా, ఆసక్తి చూపుతున్న పలు సంస్థలకు ఇవ్వడమా అనేది ఇంకా తేల్చాల్సి ఉంది.' –కందుల దుర్గేష్?, పర్యాటక శాఖ మంత్రి

## గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ –2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2024 జూన్ 2 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది.ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతి బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. ఈ బిల్లును పరిశీలించిన అనంతరం.. న్యాయ నిపుణులతో సంప్రదింపుల తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ 2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం జూన్ 2, 2024 నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని పేర్కొన్నారు.ఏపీ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లును కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా.. ఉభయసభలు ఆమోదం తెలిపాయి. సుమారు ఐదు గంటలు లోక్‌సభ, రాజ్యసభల్లో అమరావతి బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండానే అమరావతికి బిల్లుకు లోక్ సభ, రాజ్యసభలు ఆమోదం తెలిపాయి.

## వీధి కుక్కల దాడిలో చిరుత పులి పిల్ల మృతి



**దువ్వూరు,ఏప్రిల్ 07 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం పరిధిలోని చిన్న బాకరాపురం గ్రామంలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలో సంచరిస్తున్న ఒక చిరుత పులి పిల్లపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో, ఆ దాడిలో గాయపడిన చిరుత పిల్ల అక్కడికక్కడే మృతి చెందింది.స్థానిక గ్రామస్తుల కథనం ప్రకారం.. ఆహారం లేదా నీటి కోసం అటవీ ప్రాంతం నుండి జనావాసాల్లోకి వచ్చిన చిరుత పిల్లను చూసిన కుక్కలు ఒక్కసారిగా దానిపై విరుచుకుపడ్డాయి. చిరుత పిల్ల చిన్నది కావడంతో కుక్కల దాడిని తట్టుకోలేక ప్రాణాలు వదిలింది. ఉదయాన్నే పొలాలకు వెళ్లే రైతులు మృతదేహాన్ని గమనించి గ్రామస్తులకు మరియు అటవీ శాఖాధికారులకు సమాచారం అందించారు. సమా చారం అందుకున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అన్వర్ హుస్సేన్,నీలాపురం బిట్ ఆఫీసర్ సుచిత్ర మరియు అటవీ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని చిరుత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం దువ్వూరు పశు వైద్యశాలలో పోస్టుమార్టం చేసి,దహనం చేశారు.

## అదుపు తప్పి కారు బోల్తా

**ఆరుగురికి గాయాలు**



**దువ్వూరు,ఏప్రిల్ 07 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని ఐ.బయనపల్లె మెట్ట వద్ద మంగళవారం అదుపుతప్పి కారు బోల్తా పడి, పొలాల్లోకి దూసుకెళ్ళింది.వివరాల్లోకెళితే మైదుకూరు మండలం జీవి సత్రం గ్రామంలో తమ బంధువుల ఇంటికి వచ్చి,తిరిగి సొంత ఊరికి హైదరాబాద్ వెళ్తుతూ మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న శివ (37),నాగజ్యోతి (30),రాజేశ్వరి (30),షనిత్ (11) భవ్య (9) యశ్వంత్ (7)వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను దువ్వూరు 108 అంబులెన్స్ ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గుంతకల్లు ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు డ్రోన్ పైలట్ లైసెన్సులు




**గుంతకల్లు ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఏ) విద్యార్థులు పిఎం–ఉష పథకంలోని సాఫ్ట్ కంపోనెంట్ కార్యక్రమాల కింద నిర్వహించి న 'రిమోట్ పైలట్ శిక్షణ'ను కళాశాలకు చెందిన 9 మంది విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేసి,డిజిసిఏ ఆమోదిత లైసెన్సులను పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 32 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 9 మంది విద్యార్థులు డిజిసిఏ ఆమోదిత రిమోట్ పైలట్ శిక్షణ కోర్సును రాక్సా అకాడమీ, కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలో విజయవంతంగా పూర్తి చేసి డిజిసిఏ ఆమోదిత లైసెన్సులను పొందారు. ఈ లైసెన్సులు 10 సంవత్సరాల పాటు చెల్లుబాటు అవుతాయి అని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ మరియు పిఎం–ఉష సమన్వ యకర్త ఏ. రవిశంకర్ శర్మ పర్యవేక్షించారు.

## 35 లక్షలతో !.. సి.సి,రోడ్డునిర్మాణం!..

**ఎం.పి.పి,కారం లక్ష్మి,!..**

**స్పెషల్ ఆఫీసర్ (ఎం.పి.డి.ఓ)ఇమ్మానియల్!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్7(ప్రజాజ్యోతి ప్రతినిధి)**35,00000/- లక్షల రూపాయల వ్యయంతో కుందులూరు పంచాయతీ,టేకులూరు గ్రామంలో,సి.సి,రోడ్డు,పనులకు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించామని,ఎం.పి.పి,కారం లక్ష్మీ, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎం.పి.డి.వో, ఇమ్మానియల్,చెప్పారు.మంగళవారం,వరరామచంద్రాపురం మండలం కుందులూరు పంచాయతీ టేకులూరు గ్రామంలో 35,00000/- లక్షల రూపాయల సి.సి,రోడ్డు శంకుస్థాపన చేసిన,ఎం.పి.పి,కారం లక్ష్మి, కుందులూరు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఇమాన్యుల్, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మాట్లాడుతూ అభివృద్దేకూటమి ప్రభుత్వం ధ్యేయమన్నారు.మారుమూల గ్రామాలనుసైతం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,చొరవతో 35,00000/- లక్షల రూపాయల, సి.సి,రోడ్డు నిర్మాణం చేయడం,ఏజెన్సీ కొండరెడ్డి గ్రామాల ప్రజలపై ఆమెకు ఉన్నఅభిమానం మరువలేనిదన్నారు. మండల ప్రజలతరపున శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవికి, ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఇదిమన ప్రభుత్వం,మంచిప్రభుత్వమని వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,నియోజకవర్గ వాణిజ్య విభాగం, అధ్యక్షులు బీరక ప్రకాష్ రావు,బోర్ర ఆదినారాయణ,తెల్లం అప్పారావు మాజీ సర్పంచ్ రవ్వా బుచ్చయ్య, కన్నప్పరెడ్డి,బింగి విష్ణు, ముత్యాల చంద్రశేఖర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్,అప్పాజీ కిషోర్,సి.పి.ఎం,పార్టీ నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# అంజుమన్ స్ట్రీట్‌లో దొంగల హల్‌చల్!

**ఇంట్లోకి చొరబడి మొబైల్ అపహరణ..**

**సీసీ కెమెరాల్లో నిందితుడి దృశ్యాలు నిక్షిప్తం**

**నంద్యాల ఎప్రిల్ = 7 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్**



**నంద్యాల, ఏప్రిల్ 5:** నంద్యాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర్లో ఉన్న అంజుమన్ స్ట్రీట్‌లో సోమవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా జనావాసాల మధ్య దొంగలు చొరబడుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సోమవారం జరిగిన ఈ ఘటనలో ఒక గుర్తు తెలియని వ్యక్తి అంజుమన్ స్ట్రీట్‌లోని ఓ ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అక్కడ ఉన్న ఖరీదైన మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా దొంగిలించి పరారయ్యాడు. కేవలం ఒక ఇంట్లోనే కాకుండా, సదరు నిందితుడు ఆ చుట్టుపక్కల ఉన్న మరికొన్ని ఇళ్లలోకి కూడా ప్రవేశించేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. వరుసగా ఇళ్ల కిటికీల్లోంచి తొంగిచూస్తూ, లోపలికి వెళ్లేందుకు దారి వెతికాడు. అయితే అక్కడ అనువైన పరిస్థితి లేకపోవడం, ఏమీ దొరక్కపోవడంతో అక్కడి నుంచి మెల్లగా జారుకున్నాడు. ఈ మొత్తం ఉదంతం సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. నిందితుడి కదలికలు కెమెరా దృశ్యాల్లో స్పష్టంగా కనిపిస్తుండటంతో పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు, ప్రస్తుతం ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్లలో గాలి కోసం, కూలర్ల ఏర్పాటు కోసం తలుపులు, కిటికీలు తెరిచి ఉంచుతున్నారు. దొంగలు ఇదే అదునుగా భావించి లోపలికి ప్రవేశిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు ఒకరికొకరు హెచ్చరించుకుంటున్నారు. వేసవి కాలంలో నిద్రపోయే సమయంలో కూడా తలుపులు జాగ్రత్తగా బిగించుకోవాలని, అపరిచిత వ్యక్తులు కాలనీల్లో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి కరపత్రములు విడుదల



**ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి)** ఈ నెల 14 న ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణం లో వేలాది మందితో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవ సభ కు ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుండి దళిత, గిరిజను లైన మాల, మాదిగ,బేడ, బుడగ జంగాలు, మోచి, మాల దాసరి, ఎరుకల సామాజిక వర్గాలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ యస్.దేవసహాయం, చైర్మన్ డాక్టర్ ఎర్రకోట సంకుల మహా లింగప్ప లు పిలుపునిచ్చారు. వారు మంగళ వారం జయంతి ఉత్సవ కోర్ కమిటి సభ్యులు ఎల్.ఐ.సి.పరిగెల భాస్కర్,జి.ఆనంద్ చైతన్య మాదిగ, కదిరికోట ఆదెన్న, ఆరేకంటి భాస్కర్ లతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14న ఉదయం 9:00 గంటలకు పట్టణంలోని ఎం. బి.చర్చి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు. ర్యాలీలో వందలాది డప్పులతో దరువు కార్యక్రమం, యువకుల చేత కర్రసాము విన్యాసాలు, కళాకారుల గజ్జె ప్రదర్శన వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి పూలమాలాంకరణ అనంతరం ఎమ్మార్వో ఆఫీస్‌లో జయంతోత్సవ సభ జరుగుతోందన్నారు. భారతదేశానికి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ త్యాగం, సేవలను స్మరిస్తూ అణగారిన వర్గాలంతా ఒకటిగా ఐక్యమై జయంతి ఉత్సవాలను వందల డప్పుల మోతలతో వేలాది జనముతో దద్దరిల్లేలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ లు యం. సురేష్ వరప్రసాద్, మాల రాజా రమేష్,సభ్యులు టీచర్ ఎరుకల కృష్ణ, గంజహళ్లి మహాదేవ్ మాదిగ, యస్. రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, సు మాల అంతోని, కనక వీడు రాజు, సప్పొగు తిమ్మన్న, గుడికల్ స్వామి దాసు, ముగతి నరసన్న,సుమాల రాజు, అల్వాల నాగరాజు, మరియు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరు నిర్లక్ష్య వైద్యుల సస్పెన్షన్ కు రంగం సిద్ధం



**నంద్యాల ఎప్రిల్ = 7 ప్రజాజ్యోతి రిపోర్టర్ (యస్.భాస్కర్ )** నంద్యాల జిల్లాలో వైద్య నిర్లక్ష్యంపై అధికారుల కదలిక మహానంది మండలం తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఘటనపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా సీరియస్ విచారణలో వైద్యుల నిర్లక్ష్యం స్పష్టం షోకాజ్ నోటీసులను జారీ చెయ్యాలని జిల్లా వైద్యాధికారికి,కలెక్టర్ ఆదేశాలు..! లిజిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై తనిఖీలకు అధికారుల హెచ్చరిక.

## తాగునీటి సమస్య కొత్త బోరు, గ్రావెల్ రోడ్డు కోసం వినతిపత్రం



**ఎటపాక, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గుండాల పంచాయతీ గొల్లగట్ల గ్రామంలో ఎండాకాలం ప్రభావంతో కొన్ని బోర్లలో నీటి మట్టం తగ్గిపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. మరో వీధిలో కూడా తాగునీటి సమస్య ఉన్నందున కొత్త బోరు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.అలాగే పెనుబల్లి రాంబాబు ఇంటి నుండి బుద్దులు కాంతారావు ఇంటివరకు, మాజీ సర్పంచ్ గుండి సీతమహాలక్ష్మి ఇంటి నుండి గుండి జంపన్న ఇంటివరకు గ్రావెల్ రోడ్డు వేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై గతంలోనే మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో, పెసా కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం సచివాలయ సిబ్బందికి గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బుద్దులు భద్రయ్య, పెసా ఉపాధ్యక్షులు, శాఖ కార్యదర్శి పెనుబల్లి భీష్మారావు (పెసా కార్యదర్శి), పార్టీ శాఖ సభ్యులు బుద్దులు ఏడుకొండలు, కల్లూరి వెంకట్రావు, నూతలపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ కార్యాలయంపై దాడిని ఖండించిన కాట్రేనికోన ప్రెస్ క్లబ్




**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన హైదరాబాద్‌లోని ఏబీఎన్ (ఆంధ్రజ్యోతి) ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని కాట్రేనికోన ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా కాట్రేనికోన ప్రెస్ క్లబ్‌లో మంగళవారంఏర్పాటు చేసిన అత్యసర సమావేశంలో అధ్యక్షుడు పిఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు, ప్రసార మాధ్యమాలపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. నిజాన్ని, నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువస్తున్న మీడియా గొంతు నొక్కాలని చూడటం, భౌతిక దాడులకు పాల్పడటం దుర్మార్గం అని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా పరిగణించాలని, దాడికి పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం విష్ణు, మట్టపర్తి రవీంద్రనాథ్, కే.సురేష్ , గంటి బోస్ జగడం శ్రీనివాస్, ఎం శ్రీహరి, గ్రంధి నానాజీ, ఎన్ నాని బాబు, కొంకి రవి, జీ బ్రహ్మాజీ, పీవీ రమణ, డి రవి,తాడి శ్రీనివాస్, చక్రి, బీ శ్రీను తదితరులు ఈ దాడిని ఖండించారు.

# బిడ్డకు,బిడ్డకూ మధ్య గ్యాప్ ఉండాలి!

**ధనం కన్నా!ఆరోగ్యం మిన్నా!..**

**డాక్టర్ నీలుఫర్!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్7(ప్రజాజ్యోతి, ప్రతినిధి)** బిడ్డకు బిడ్డకు, మధ్యగ్యాప్, పాటించాలని కుటుంబనియంత్రణ, పాటించాలని రేఖపల్లి, పి.హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ (డాక్టర్) నీలుఫర్, అన్నారు.మంగళవారం, రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి డాక్టర్ నీలుఫర్,ఆధ్వర్యంలో రేఖపల్లి,సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం అద్భుతంగా నిర్వహించామన్నారు.అలాగే మనవహారంపెట్టి నినాదాలు చెప్పటం జరిగిందని వివరించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా వుండాలని తల్లి,బిడ్డలు క్షేమంగా జన్మించాలని,మాతృ మరణాలు శిశుమరణాలు అరికట్టాలని పేర్కొన్నారు. బిడ్డకు బిడ్డకు మధ్యఎడం పాటించాలని, కుటుంబ నియంత్రణ పాటించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యమేమహా భాగ్యం, ధన్నంకన్నా ఆరోగ్య ముఖ్యమని చెప్పారు.అలాగే ఈరోజు ఆరోగ్యం కేంద్రంలో!ఆశలకుఆశడే సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.జీడిగుప్ప,మెడికల్ ఆఫీసర్( డాక్టర్)నిరంజన్ కుమార్,ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం భారీగా నిర్వహించారు.ఈమానవహారం కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ స్వర్ణ లత,పి.హెచ్.ఎన్ భద్రకాళి ఏ.ఎన్. ఎం,లు, చంద్రమ్మ లక్ష్మి పార్వతి,మల్లేశ్వరి, మహేశ్వరీ శశికల,పున్నమ్మ,హెచ్.ఏ,లు శ్రీనివాస్, రత్తయ్య, సతీష్, సి.హెచ్.ఓ,మంగ, పవన్,ఆశలు, జీడిగుప్ప ఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో నిలిచిన ఆరోగ్య సేవలు




**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కోసం ఉత్త హామీలు తప్ప బిల్లుల గురుంచి ఏమి తేల్చని సర్కారు పేద రోగులు ఇబ్బందులు పడుతున్నా.. కనీసం పట్టించుకోని చంద్రబాబు- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని. వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ.3 వేల కోట్లకు పైగా బకాయి పెట్టడం వలన నిరుపేద, మద్యతరగతి కుటుంబాలు రోగ పీడితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చికిత్సల కోసం ఆరోగ్యశ్రీ కార్డుతో ఆస్పత్రులకు వెళ్లి నిరాశగా వెనుదిరుగుతున్న వందలాది మంది రోగులు. గత ప్రభుత్వ హయాంలో గడప గడపకూ అందిన సంక్షేమం, నేడు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు.నాడు తన పాదయాత్రలో ఖరీదైన వైద్యం దొరక్క పేదలు పడుతున్న ఇబ్బందులు చూసి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్యం కోసం పేదలు ఏ ఒక్కరూ అప్పుల పాలు కాకూడదనే తాపత్రయంతో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స వ్యయం పరిమితిని ఏకంగా రూ.25 లక్షలకు పెంచుతూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులంటే సిబ్బంది ఉండరనే దుస్థితిని ప్రభుత్వం పూర్తిగా మార్చేసిందన్నారు. అలాంటి ఆరోగ్య శ్రీ పథకం నేడు కుంటుపడే పరిస్థితికి వచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 1059 ప్రోసీజర్స్ ఆరోగ్య శ్రీ ఉండేదని.. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెయ్యి రూపాయలు చికిత్స ఖర్చు దాటితే ఆరోగ్య శ్రీలోకి తీసుకువచ్చామని గుర్తు చేశారు. ఒకవైపు ప్రజలకు సంపూర్ణ వైద్య భరోసా కల్పించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు మరోవైపు చికిత్స అనంతరం రోగులు కోలుకునే వరకూ ఆ కుటుంబం జీవన భృతి కోసం ఇబ్బంది పడకుండా వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా ఆదుకున్నారు. వైద్యులు సూచించిన మేరకు నెలకు రూ.5 వేల వరకూ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన రోజే రోగుల ఖాతాల్లో జమ చేశారు. రోజువారీ కూలీలు, చిరు వ్యాపారుల కుటుంబాల్లో సంపాదించే వ్యక్తి ఆస్పత్రి పాలైతే పోషణ కష్టతరంగా మారుతోందని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య ఆసరా సాయం కష్ట కాలంలో వారు ఆర్థిక ఇబ్బందుల పాలు కాకుండా ఆదుకుంది. సామాన్యులు ఆసుపత్రికి వెళితే పట్టించుకునే పరిస్థితి లేకుండాపోయిందన్నారు. కూటమి ప్రభుత్వ నిర్వాకం కారణంగా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. సర్కారు ఆసుపత్రుల్లో మందుల కొరత వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందకుండా చేసేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఆరోగ్యశ్రీలో మార్పు ఏ మాత్రమూ సరికాదన్నారు. వైసిపి హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతి పొందామని చెప్పారు. నాడు-నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధికి రూ.17 వేల కోట్లు ఖర్చు చేశామని తెలియజేసారు.2014 నుంచి 2019 వరకు కేవలం 1059 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించగా.. 2019 నుంచి 2024 వరకు 3257 వ్యాధులకు చికిత్స అందించామని తెలిపారు. 2019లో టిడిపి ప్రభుత్వం రూ.632 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లిపోగా తమ ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని తెలియజేశారు చేశారు.

# విజ్ఞానానికి అండగా నిలుద్దాం ఆరోగ్యం కోసం కలిసి పనిచేద్దాం

గౌరీదేవిపేట పిహెచ్సీలో ఘనంగా
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం
ఆరోగ్యమే మహాభాగ్యం
– ప్రజల్లో చైతన్యం నింపిన వైద్య సిబ్బంది




**ఎటపాక, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం పరిధిలోని గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వైద్య అధికారులు డా. దేవినాగ్, డా. శ్రీదేవి నాయకత్వంలో ఆరోగ్య కేంద్రం నుండి గన్నేరుకొయ్యపాడు గ్రామం వరకు అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించారు. ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది నినాదాలతో గ్రామస్తులను ఆకర్షించారు. “ఆరోగ్యమే మహాభాగ్యం”, “ధనం కన్నా ఆరోగ్యం ముఖ్యం”, “మాతృ--శిశు ఆరోగ్యం మన బాధ్యత” వంటి నినాదాలతో ప్రజలకు ఆరోగ్య ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి ఆరోగ్య సందేశాలను ప్రజలకు విస్తృతంగా చేరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైద్యులు ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మాతృ మరణాలు మరియు శిశు మరణాలను అరికట్టడంలో ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. బిడ్డలకు మధ్య తగిన విరామం పాటించడం, కుటుంబ నియంత్రణను అనుసరించడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. పోషకాహారం వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రమైన త్రాగునీరు, వ్యాధుల నివారణకు టీకాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అదే విధంగా గౌరీదేవిపేట ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో ప్రత్యేకంగా “ఆశా డే” సమావేశం నిర్వహించి గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవలను మరింత సమర్థంగా అందించేందుకు సూచనలు ఇచ్చారు. గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను సమయానికి గుర్తించి తగిన వైద్య సేవలు అందించడంలో ఆశాల పాత్ర కీలకమని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని వైద్యులు తెలిపారు.

## వంతెన కింద భారీ సొరంగం కూలే ప్రమాదం

**తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి**



**ఎటపాక, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల పంచాయతీ పరిధిలోని గొల్లగట్ట గ్రామంలో ఉన్న వంతెన వరదల కారణంగా ప్రమాదకర స్థితికి చేరుకుంది. ఇటీవల కురిసిన వరదల ప్రభావంతో వంతెన కింద ఉన్న గోడతో పాటు మట్టి భారీగా కొట్టుకుపోయి, వంతెన అడుగుభాగంలో పెద్ద సొరంగం ఏర్పడింది. దీంతో రోడ్డు పై నుంచి భారీ వాహనాలు వెళ్లే సమయంలో వంతెన కూలిపోయే ప్రమాదం నెలకొంది. ఈ పరిస్థితి కొనసాగితే ఎప్పుడైనా ప్రాణ నష్టం సంభవించే అవకాశముందని గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎటపాక ఎంపీడీఓ విజయ దత్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు తక్షణమే స్థలాన్ని పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు మరియు పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బుద్దులు భద్రయ్య (పెసా ఉపాధ్యక్షులు), పార్టీ శాఖ కార్యదర్శి పెనుబల్లి భీష్మారావు (పెసా కార్యదర్శి), పార్టీ శాఖ సభ్యులు బుద్దులు ఏడుకొండలు, కల్లూరి వెంకట్రావు, నూతలపాటి సుధాకర్ (మాజీ వార్డ్ సభ్యుడు) పాల్గొన్నారు. అలాగే గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా గోడేటి భగవత్ కుమారి





ఎటపాకకు దక్కిన అరుదైన గౌరవం
కూటమి ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ
హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు, స్థానికులు

**ఎటపాక, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్టు బోర్డును కూటమి ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. ఈ నూతన బోర్డులో పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని ఎటపాక మండల కేంద్రానికి చెందిన గోడేటి భగవత్ కుమారికి సభ్యురాలిగా అవకాశం కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయడంతో ఎటపాక ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. గోడేటి భగవత్ కుమారి, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్ సతీమణి. వీరి కుటుంబం దశాబ్దాలుగా ప్రజా సేవా కార్యక్రమాల్లో చురుకుగా ఉంటూ, ప్రాంతీయ అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది.ముఖ్యంగా మహిళా సాధికారత, సామాజిక సేవా రంగాల్లో ఆమె చూపుతున్న చొరవకు గుర్తింపుగానే ప్రభుత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించిందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. ఎటపాక లాంటి ప్రాంతం నుండి రాష్ట్రస్థాయిలో ప్రసిద్ధి చెందిన దేవస్థానం బోర్డులో సభ్యురాలిగా ఎంపికవ్వడం మండల గౌరవాన్ని ఇనుమడింపజేసిందని పలువురు కొనియాడారు.భగవత్ కుమారి నియామకంపై ఎటపాక మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆమెను స్వయంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నేత ముివ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ.. “సత్యదేవుని సేవలో పాల్గొనే అవకాశం భగవత్ కుమారికి దక్కడం మా అందరికీ గర్వకారణం. భక్తులకు కనీస వసతుల కల్పనలో, ఆలయ ప్రతిష్టను పెంచడంలో ఆమె తన వంతు పాత్ర పోషిస్తారని నమ్ముతున్నాం” అని పేర్కొన్నారు. మొత్తం 16 మంది సభ్యులతో అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డును ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ బోర్డుకు చైర్మన్‌గా ఇనుగంటి వెంకట రోహిత్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కొత్త బోర్డు ఆధ్వర్యంలో అన్నవరం క్షేత్రం ఆధ్యాత్మికంగా, పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మహిళా ప్రాతినిధ్యానికి పెద్దపీట వేస్తూ, సేవా దృక్పథం గల భగవత్ కుమారికి ఈ పదవి దక్కడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## మీరక్షణ మాబాధ్యత!..

నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకోం!..
ఎస్సై సాధిక్!..




**వి.ఆర్.పురం,ఏప్రిల్7 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**మీరక్షణ మాబాధ్యత,నియమనిబంధనలు “తూచా”తప్పకుండా పాటించాలని,వి.ఆర్.పురం ఎస్సై సాధిక్,సూచించారు. మంగళవారం ఆటో డ్రైవర్లు యజమానులు,డ్రైవర్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా రేడియం స్టిక్కర్లు, ఉండాలని సూచించారు. వెహికిల్ రికార్డు,డ్రైవింగ్లైసెన్సులు,ఉండాలని చెప్పారు. వెహికిల్ సరైన రికార్డులు లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ డ్రైవింగ్ చేసినా!చేసినట్లు ఫిర్యాదులు వచ్చినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే!ఊరుకునే ప్రశక్తిలేదని వివరించారు.ఆల్కాహాల్ సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.పరిమితికి మించి ఎక్కించవద్దని సూచించారు.ఈ సమావేశంలో ఆటో డ్రైవర్లు, యజమానులు వరరామచంద్రాపురం స్టేషన్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## పోలీసు నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు




**నంద్యాల ఎప్రిల్ = 7 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల నష్టపోతున్న రైతులకు అండగా నిలిస్తే, పోలీసులతో నిర్బంధాలు పాతడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తీవ్రంగా ఖండించారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వెలువరిస్తున్న కాలుష్యంతో పంట పొలాలు దెబ్బతిని రైతులు కుదేలవుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని అణచివేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రాజకీయ పెత్తందార్ల ముఠాలు సామాన్య రైతులను ప్రశ్నించనీయకుండా అడ్డుకుంటున్నాయని విమర్శించారు. రైతులకు అండగా నిలిచిన వారిపై పోలీసులను ప్రయోగించడం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు. “రాజకీయ నాయకులకు, పోలీసులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. కాలుష్య బాధితులకు నష్టపరిహారం ఇప్పించేందుకు ప్రయత్నించాలి. అది చేతకాకపోతే శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులకు సహకరించాలి కానీ, ఇలా అడ్డదారులు తొక్కితే సహించే ప్రసక్తి లేదు” అని ఆయన హెచ్చరించారు. నిర్బంధాలు పెరిగే కొద్దీ ఉద్యమం మరింత ఉధృతం అవుతుందే తప్ప ఆగిపోదని బాబా ఫక్రుద్దీన్ స్పష్టం చేశారు.

## బీజేపీ నాయకులకు ఘనంగా సన్మానం చేసిన సిరిపురం తెజేశ్వరరావు



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**ఈ రోజు పాతపట్నం మండలం పెద్ద లక్ష్మిపురం సర్పంచ్, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి శ్రీ అన్నెపు ఉమామహేశ్వరావు , సరాలి సర్పంచ్, పాతపట్నం బీజేపీ మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు ఇద్దరి సర్పంచుల పదవికాలం పూర్తి అయినందున పాతపట్నం బీజేపీ క్యాంపు కార్యాలయం లో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఇద్దరు బీజేపీ సర్పంచ్ లకు దుస్సాలువాతో సత్కరించారు. జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు మీరు ఆ పంచాయతీ లో అందించిన సేవలు ఇంకా ప్రజలతో మమేకమై మరిన్ని పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తాడేలా భూపతి, బీజేపీ పాతపట్నం సీనియర్ నాయకులు దుక్క శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధానకార్యదర్శి బడియాల బాబురావు , సత్యన్నారాయణ పాల్గున్నారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

--------- ఎంపీడీవో విజయ8లలిత
పదవీకాలం పూర్తయిన సందర్భంగా సర్పంచులకు ఘన సన్మానం



**హోళగుండ, ఏప్రిల్ 7,ప్రజా జ్యోతి న్యూస్ --** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ఐదేళ్ల పాటు వారు అందించిన సేవలు అభినందనీయమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ లలిత కొనియాడారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో అధికారులతో కలిసి సర్పంచులను ఘనంగా సన్మానించారు.పల్లెల ప్రగతి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో సర్పంచులు వారధిలా పనిచేశారని అధికారులు పేర్కొన్నారు.సిమెంట్ రోడ్ల నిర్మాణం, మురికినీటి కాలువల నిర్వహణ, వీధి దీపాలు మరియు పచ్చదనం పెంపొందించడంలో సర్పంచులు చూపిన చొరవను ఎంపీడీవో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. పదవీకాలంలో సహకరించిన అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం తమకు దక్కిన గొప్ప గౌరవమని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,ఎంపీపీ తనయుడు ఈసా, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు లోకేష్ చేతుల మీదుగా సన్మానం పొందటం అభినందనీయం

**టిడిపి అవార్డు గ్రహీత సూర్యనారాయణ రాజుకు సత్కారం.**

**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 7.** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీకి విస్తృత సేవలు అందిస్తున్న గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు టిడిపి ఆవిర్భావం దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా సన్మానం పొందటం చాలా అభినందనీయమని జనసేన సీనియర్ నాయకులు ఇనుకొండ రంగారావు అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు పోడూరు మండలం క్లస్టర్ 1 టీడీపీ ఇన్ చార్జ్, సాగునీటి సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు శేషారత్నం దంపతులను కొమ్ము చిక్కాలలోని ఆయన స్వగృహం నందు వేడంగి టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇనుకొండ రంగారావు మాట్లాడుతూ నియోజకవర్గ నాయకునిగా నియోజకవర్గంలో గుర్తింపు పొందిన గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు పార్టీని అంటిపెట్టుకునే ఉండి నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుండి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ వరకు అందరి అభినందనలు అందుకోవడం గర్వించదగిన విషయమన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసే నాయకులకు కార్యకర్తలకు గుర్తింపు వస్తుంది అనడానికి ఇది నిదర్శనమని అన్నారు. తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలం పురుషోత్తం మాట్లాడుతూ 44 గా టిడిపిలో కొనసాగుతూ అందరూ నేటికీ అదే ఉత్సాహంతో పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్నందున అయనకు ప్రత్యేక గర్తింపు వచ్చిందన్నారు. టిడిపి మండల కార్యదర్శి కొండేటి ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత పదవులు ఆశించకుండా పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎంతో కృషి చేస్తున్న సూర్యనారాయణ రాజు మంత్రి నిమ్మల రామానాయుడు అభిమానాన్ని చూరగొని టీడీపీ అవార్డుకు ఎంపిక అయ్యారన్నారు. మండల కమిటీ సభ్యులు చెల్లబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రాజు ఇప్పుడు పార్టీలో కొనసాగుతున్న యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ తగిన సలహాలను ఇస్తూ వారికి దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. ఇటువంటి నాయకుల బాటలో నడిచే వారికీ పార్టీలో అధిష్టానం గుర్తింపు వస్తుందన్నారు. కార్యదర్శి రామం మాట్లాడుతూ కొమ్ముచిక్కాల గ్రామ సర్పంచిగా ఎంపీటీసీగా నిరుతంగా మద్యక్షునిగా నటి ప్రజాసేవ పరిమారులు మండల టిడిపి అధ్యక్షుడిగా బిట్టు పార్టీ సేవలు తిరుకాలంగా అందిస్తున్న చూదండి పార్టీలో మరింత గుర్తింపుని ఇవ్వాలని అన్నారు సూర్యనారాయణ రాజు శేషారత్నం దంపతులను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ తన తేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు కు నియోజకవర్గంలో కోడూరు మండలంలో తనను వెన్నంటే వింటున్నాం పార్టీ నాయకులు కార్యకర్తలకు సహకారాన్ని ఎప్పుడు మర్చిపోలేను అన్నారు ఎంపీటీసీ నరసింహారావు దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ రేకుపల్లి శ్రీనివాసరావు సీనియర్ టిడిపి నాయకులు కొల్లు వెంకట్రావు అకెనసత్యనారాయణ పొన్నమండ చింతారావు దుప్పనపూడి సూర్య చంద్రరావు మల్లాడి విష్ణు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భూమి ఇచ్చి వెంటనే వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి

**పోలవరం నిర్వాసిత గిరిజనులకు సాగు నీరు,**
**ఉపాధి హామీ కల్పించాలని సీపీఎం డిమాండ్**

**కూనవరం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** పోలవరం ప్రాజెక్టు ముంపులో నిర్వాసితులైన గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను తక్షణమే లెవెలింగ్ చేసి సాగు నీటి వసతులు కల్పించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. కూనవరం మండలం బొజ్జరాయిగూడెం గ్రామ శాఖ సమావేశం పాండ్రూమ్ రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు పాయం సీతారామయ్య మాట్లాడుతూ పలు సమస్యలను ప్రస్తావించారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పుకుంటున్నప్పటికీ, ప్రాజెక్టు ముంపులో ఉన్న నిర్వాసితుల పునరావాసం, గిరిజనులకు భూమికి భూమి ఇవ్వడం, సాగు నీటి సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై మాత్రం స్పష్టత లేదని విమర్శించారు. చదువుకున్న నిర్వాసిత యువతకు ఉద్యోగాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం ఎప్పుడైనా చర్చించిందా అని ప్రశ్నించారు. బొజ్జరాయిగూడెం గ్రామస్తులకు ఎటపాక మండలం రాయినిపేట గ్రామంలో కేటాయించిన భూములకు సరైన భూ రికార్డులు లేకపోవడంతో రైతుల పేర్లు వెబ్‌సైట్‌లో నమోదు కాలేదని తెలిపారు. దీంతో 2019 నుంచి ఇప్పటివరకు రైతు భరోసా, అన్నదాత సుఖీభవ పథకాల నిధులు అందడం లేదని అన్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, గిరిజనులను మోసం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాజధాని అమరావతి రైతులకు కోరుకున్న భూ ప్యాకేజీలు, గృహ నిర్మాణానికి స్థలాలు, నెలకు రూ.6000 పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల విషయంలో మాత్రం వివక్ష చూపుతోందా అని ప్రశ్నించారు. పోలవరం ముంపు ప్రాంతాల్లో ఎక్కువ మంది గిరిజనులు, అణగారిన వర్గాలవారే ఉన్నారని, అందుకే ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు మోసపూరిత హామీలను ఇక నమ్మబోరని, చివరి నిర్వాసితుడికి న్యాయం జరిగే వరకు ప్రజలను సమీకరించి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. 41 కాంటూరు పరిధిలో నష్టపరిహారం పొందుతున్న గ్రామాల గిరిజనులకు తక్షణమే భూమికి భూమి ఇచ్చి చదును చేయాలి, వ్యవసాయానికి సాగు నీటి వసతి



కల్పించాలి, పునరావాస కాలనీల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలి, రేషన్ బియ్యం అదే ప్రాంతంలో అందించాలి, చదువుకున్న నిర్వాసిత యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి,50 సంవత్సరాలు నిండిన ప్రతి నిర్వాసితుడికి అమరావతి రైతులకు ఇస్తున్నట్టే పెన్షన్ ఇవ్వాలి,భూమి ఇచ్చిన వెంటనే రైతుల పేర్లు అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరావు, మండల కమిటీ సభ్యుడు బి. రామారావు, శాఖ సభ్యులు నానుపల్లి వెంకటేశ్వరావు, మోసం హరీష్, సోడే సుమన్, గుండం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కవిటంలో ఘనంగా జరిగిన బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 7.** పోడూరు మండలం కవిటం లో బిజెపి కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మండల బిజెపి అధ్యక్షులు చింతపల్లి రమేష్ శెట్టి మేడపాటి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా పోడూరు మండల ఇన్ చార్జ్ జక్కంపూడి కుమార్ జిల్లా కార్యదర్శి కుచ్చర్లపాటి భారతి జిల్లా ఓ బి సి మహిళా ఉపాధ్యక్షురాలు బండి జ్యోతి గజిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు చెల్లబోయిన మురళీకృష్ణ ముఖ్య అతిధులుగా పాల్గొని పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి మండల నాయకులు కృషి చెయ్యాలని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేస్తున్న దేశాభివృద్ధిని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి అందిస్తున్న సహకారాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని తమ సందేశాలలో సూచించారు. ఈ కార్యక్రమంలో 15 గ్రామాల శక్తి కేంద్ర ఇన్చార్జులు , పోడూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఆకుమతి పెద్దిరాజు , మండల ఉపాధ్యక్షులు వెంద్ర నరేష్ కుమార్ కుడుపూడి జయరాజు కౌరు నాగబాబు గుమ్ములూరు జిన్నూరు శక్తి కేంద్రాల ఇన్ చార్జులు కుడుపూడి జయరాజు వల్లూరి నాగ వర ప్రసాదు , పెచ్చెట్టి సుబ్రహ్మణ్యం కార్యదర్శి ఆదిత్య, కడలి అనంత లక్ష్మి గుబ్బల తరుణ్ దీప్, దొంగ చిరంజీవి, బూరబత్తుల శ్రీనివాస్ పోలవరం కార్యకర్తలు, జి కామేష్, కేత శ్రీనివాసు చింతపల్లి నరేష్ కుమార్ గుబ్బల శ్రీను శరత్ కుమార్ రెడ్డి సురేందర్ రెడ్డి వారుత్రినాధ్ రెడ్డి , టీ త్రిమూర్తులు కర్రీ వెంకట రెడ్డి తదితర పదాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులర్ కోసం ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపు

**కాంట్రాక్ట్ ఒ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలి**

**ఏజెన్సీ వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**




**చింతూరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** చింతూరు లో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఐ యన్ టి యు సి ,పారామెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ, ఇంకా ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయాల్సి వస్తోందని సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం, సర్వీస్ భద్రత, అన్ని హక్కులు కల్పించాలని కోరారు. ఏజెన్సీ వ్యాప్తంగా ఉన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటం వల్ల పనిభారం పెరిగి, సేవల నాణ్యత దెబ్బతింటోందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి తగిన సదుపాయాలు, భద్రత, అవసరమైన మానవ వనరులు అందించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే, దశల వారీగా నిరసనలు, చేపడతామని స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరూ ఐక్యంగా ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, సలహాదారులు ఎం నెహ్రూ,రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సీతమ్మ, రాష్ట్ర కోశాధికారి కె అర్జున్, ప్రచార కార్యదర్శి కె సత్తిబాబు, ఐ యన్ టి యు సి డివిజన్ అధ్యక్షులు డి శ్రీనివాసరావు, సి హెచ్ ఓ జిల్లా కార్యదర్శి యన్ పవన్ కళ్యాణ్ చింతూరు డివిజన్ పారామెడికల్ సిబ్బంది అందరు పాల్గొన్నారు

# అనాథ వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**హోళగుంద, ఏప్రిల్ 7,ప్రజా జ్యోతి న్యూస్ -** మండల కేంద్రంలోని అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని,భారత్ యూత్ అసోసియేషన్ హోళగుంద సభ్యులు 51 వ నెల అనాధ వృద్ధ మహిళలకు వికలాంగులకు, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబమైన హోటల్ ఈరన్న, ఎర్రమ్మ దంపతులకు,మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మ, గ్రామానికి సేవలందిస్తున్న గుర్కా నిరుపేద కుటుంబానికి శనివారం నిత్యవసర సరుకులు అందజేశారు.గత 51 నెలల నుండి అర్హులైన నిరుపేద వికలాంగులను, అనాధలను, వృద్ధులను గుర్తించి సేవ సహాయక కార్యక్రమాలు,ప్రతి నెల నిత్యవసర సరుకులను ప్రతి ఒక్కరి సహకారంతో అందజేస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు, అనాధ వృద్ధ మహిళలకు గత 51 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతినెలా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం హర్షనీయమని,స్వామి వివేకానంద ట్రస్ట్, భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులను మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# విద్యుత్ వినియోగదారుల పరిస్కార వేదిక.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** పాతపట్నం విద్యుత్ సబ్-డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఈ నెల తేదీ 9 గురువారం న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంట వరకు పాతపట్నం టౌన్, కేస్ ఎం ప్లాజా లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు సిజిర్ ఫ్ చైర్మన్ /ఏ పి ఈ పి డి సి ల్ బి.సత్యనారాయణ మరియు విద్యుత్ శాఖ ఈఈ టెక్కలి డివిజన్ ఈ.నరసింహ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ సదావకాశాన్ని పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం మరియు టెక్కలి డివిజన్ విద్యుత్ వినియోగదారులు పాల్గొనితమసమస్యలను పరిష్కరించుకోవలసింది గా కోరుచున్నారు.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి సదస్సు కు తరలిరండి-యుటిఎఫ్.పిలుపు



**కూనవరం ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫేడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోలవరం జిల్లా కేంద్రంలోని రంపచోడవరం 12 ఏప్రిల్ 2026 న జరిగే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతం చేయడానికి సంబందించి చింతూరు డివిజన్ కేంద్రంలోని యుటిఎఫ్. భవనం లో నాలుగు మండలాల అత్యవసర ప్రాంతీయ కార్యవర్గ సన్నాహక సమావేశం పోలవరం జిల్లా గౌరవ అధ్యక్షులు పండా కిష్టయ్య గారి అధ్యక్షతన జరిగింది.ప్రాంతీయ కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి యు. వెంకటనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులకు,మంత్రులకు ప్రాతినిధ్యం చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలను మరోమారు ప్రభుత్వం దృష్టికి, గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి తీసుకోచ్చే నిమిత్తం 6వ రాష్ట్ర స్థాయి గిరిజన విద్యా సదస్సు ను 12 ఏప్రిల్ 2026 ఆదివారం జరిగే సదస్సు కు గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు హాజరు కావాలని కోరారు.నాలుగు మండలాల అధ్యక్ష/ ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# వాతావరణ పరిస్థితులను అధిగమించి పంటలు సాగు చేస్తే,మంచి దిగుబడులు సాధించవచ్చు - డిఆర్ సి ఏవో స్వాతి



**దువ్వూరు, ఏప్రిల్ 07 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలోని పెద్ద జొన్నవరం రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం కడప వారి ఆధ్వర్యంలో వాతావరణ మార్పుల వలన కలిగే ప్రతికూల పరిస్థితులను తట్టుకునే విధంగా సాగు పద్దతులపైన శిక్షణా కార్యక్రమం మంగళవారం డి ఆర్ సి వ్యవసాయ అధికారిణి కె.స్వాతి సమక్షములో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పంట సాగు సమయంలో వాతావరణ పరిస్థితులు ఏవిధంగా ప్రతికూలిస్తాయో అనే వాటి పైన క్లుప్తంగా వివరించారు.రాబోయే రోజుల్లో మనకు ఎలినినో కరువు కి ముందస్తుగా మనం తగు చర్యలు తీసుకోవాలని,ముందస్తుగా ఎండాకాలం పంటలు వేసే రైతులకు తక్కువ కాలపరిమితి గల పంటలను ,బెట్ట ను తట్టుకునే రకాలను,అలాగే వీలైనంత పశువుల ఎరువును, వేసుకోవాలని సూచించారు.బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు యూరియా 10-20 గ్రాములు ఒక లీటరు నీటికి లేదా పొటాషియం నైట్రేట్ 10-20 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో పిచికారి చేసుకుంటే బెట్ట పరిస్థితిని అడిగమించవచ్చు అని సూచించారు.రాబోయే రోజుల్లో ప్రతి సీజన్లో భూసార పరీక్షలను చేసుకుని వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి అన్నారు.అలాగే వచ్చే మే నెలల్లో ఎలాంటి పంటలు ఉండవు కాబట్టి భూసారపరీక్షలకు మట్టిని సేకరించటం అనువుగా ఉంటుంది. కాబట్టి మట్టిని తీసి మట్టిపరీక్ష చేసుకుంటే దాని వలన వచ్చే లాభాలను మరియు మట్టి నీ ఏవిదంగా తీయాలి అని క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమం లో ఏఈఓ కాంతమ్మ, రామ్ చరణ్.విఏఏ మనోజ్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచం ఆరోగ్యం దినోత్సవం



**దొర్నిపాడు. ప్రజాజ్యోతి న్యూస్. మార్చి 07 (టి.అఖిల్ రిపోర్టర్ )** ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రత్యేక అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ. ఇది ఏప్రిల్ 07,న స్థాపించబడింది, ఇది అంటువ్యాధుల నియంత్రణ (కోవిడ్-19, మలేరియా), ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, వ్యాక్సిన్‌లు, మరియు ప్రపంచవ్యాప్త ఆరోగ్య ప్రమాణాలను పర్యవేక్షిస్తుంది. ప్రపంచంలోని ప్రజలందరికీ అత్యుత్తమ ఆరోగ్య సదుపాయాలను అందించడం. అంటువ్యాధులను అరికట్టడం, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేయడం, పోషకాహారం మరియు తల్లుల ఆరోగ్యంపై నివేదికలు ఇస్తుంది. ప్రజలు మంచి ఆహారం తీసుకోని ఆరోగ్యాంగా ఉండాలని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూహుళ్ళాఖాన్. ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది. ఆశావర్కర్లు పాల్గొన్నారు

## కడలూరు, పుదుచ్చేరి అక్రమ వేట పై ఉక్కు పాదం.



**ముత్తుకూరు ,ఏప్రిల్ 7( ప్రజా జ్యోతి)** కడలూరు, పుదుచ్చేరి హైస్పీడ్ బోట్ల అక్రమ వేటకు అడ్డుకట్ట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. పుదుచ్చేరి , తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కడలూరు ఫిషింగ్ బోట్ల అక్రమ ప్రవేశాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టినట్లు అధికారులు మంగళవారం తెలియజేశారు. కోస్టల్ పోలీస్ వింగ్ స్టేట్ ఇంచార్జ్ మరియు విశాఖ మెరైన్ ఐజీ గోపీనాథ్ జెట్టి ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు ఆధ్వర్యంలో సముద్రంలో గస్తీ చర్యలు ప్రారంభం కావడం జరిగింది. మూడు హైస్పీడ్ గస్తీ బోట్లతో సముద్రంపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, బాపట్ల జిల్లాల సముద్ర జలాల్లో అక్రమంగా చేపల వేటకు ఇతర రాష్ట్రాల బోట్ల ప్రవేశాన్ని నిరోధించేందుకు ఈ గస్తీ నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు స్వీయ పర్యవేక్షణలో గస్తీ బోట్లలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడింది. మెరైన్ పోలీస్, మత్స్యశాఖ మరియు అటవీశాఖ అధికారులతో సమన్వయంతో సంయుక్త బృందంగా గస్తీ చర్యలు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాలిరెడ్డి, సీఐ వెంకటేశ్వర రెడ్డి, ఇందుకూరుపేట ఎస్ఐ నాగార్జున రెడ్డి, ఎఫ్డీవోలు శ్రీనివాసరావు, సందీప్ తదితర అధికారులు పాల్గొన్నారు. గస్తీ నిర్వహించడం ద్వారా సముద్రంలో అక్రమ ప్రవేశాలు మరియు అక్రమ వేట కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలమని అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు తెలిపారు.

## ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**గుంతకల్లు ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు జువాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య అవగాహన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలు ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సమ యంలో ప్రపంచంలోని 61 దేశాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ను ఏర్పాటు చేయడము జరిగిందని మొదటగా ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్న మలే రియా వ్యాధిని నివారించుట కు ఈ దేశాలు ఎంతగానో కృషి చేశాయని ప్రపంచంలో మాన సిక మాతా శిశు సంరక్షణ వాతావరణ మార్పుల వల్ల వచ్చే వివిధ రకాల వ్యాధులు ఆహార సమస్యలు వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నా రు అని అన్నారు. కళాశాల విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. 2026 సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి "అందరికీ ఆరోగ్యం దృఢమైన భవిష్యత్తు" అనే థీమును ప్రవేశపెట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రవిశంకర్ శర్మ మాట్లాడుతూ వివేకానందుడు చెప్పిన కొన్ని విషయాలు ముఖ్యంగా ఆరో గ్యమైన శరీరంలో ఆరోగ్య మైన మనసు ఉంటుందని వాక్యానించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల జువాలజీ లెక్చరర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అయిన ఎన్ నారాయణ, కళాశాల కంట్రోల ర్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఆర్ నాగరాజు, కెమిస్ట్రీ అధ్యాప కుడు డాక్టర్ సహస్నేవలి, అధ్యాపకులు అధ్యాపకేతర బృందము మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహాయం



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఏప్రిల్ :7** మండలంలోని సీతారామ నగరం గ్రామంలోని ముత్యాలమ్మ( గత సంవత్సరం)ఆలయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సాయంగా లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన వెంటనే అక్కడే ఆనాడు పూజలో పాల్గొని తక్షణ తన వంతు సహాయంగా 50 వేల రూపాయలు అప్పుడు ఇవ్వగా,మిగిలిన 50 వేల రూపాయలను బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు.ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా మొత్తం లక్ష రూపాయలు సహాయం చేశానని తెలియజేశారు.

## పసురుపాడు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

మద్యం సేవించిన పంచాయతీ సెక్రెటరీకి సస్పెన్స్ ఉత్తర్వులుజారీ



**నంద్యాల ఎప్రిల్ = 7 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలం పసురుపాడు గ్రామ సచివాలయాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారిగనియా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ చేసిన సమయంలో పంచాయతీ సెక్రెటరీ విజయ భాస్కర్ రెడ్డి మద్యం సేవించి విధులకు హాజరైన సెక్రెటరీని కలెక్టర్ గమనించారు.దీంతో వెంటనే పోలీసుల సహాయంతో పంచాయతీ సెక్రెటరీకి బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించిచారు.పరీక్షలో 100 ఎంఎల్‌కు 65 ఎంజి ఆల్కహాల్ స్థాయి నమోదైనట్లు రుజువు కావడంతో తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పసురపాడు గ్రామ సచివాలయంలో ఆన్లైన్ అటెండెన్స్ వేయని సిబ్బందికి షోకాజ్ నోటీసు లు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ సచివాలయంలోని పలు రికార్డులను హాజరు వివరాల ను తెలుసుకున్నారు. ముఖ్యంగా జిల్లావ్యాప్తంగా సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎన్.యం.ఎస్ .ఎస్ . ప్రతిభా పరీక్షలో ముగ్గురు విద్యార్థులు స్కాలర్షిప్ కు ఎంపిక

- మండల విద్యాధికారి వెంకట సుబ్బయ్య .



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 7 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** కోవెలకుంట్ల మండల పరిధిలోని బిజినవేముల గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే ఎన్.యం.ఎస్ .ఎస్ . ప్రతిభా పరీక్షలో ముగ్గురు విద్యార్థులు స్కాలర్షిప్ కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని, మండల స్థాయిలో అత్యధిక మంది విద్యార్థులు ఎన్నికైన పాఠశాల తమదేనని ప్రధానోపాధ్యాయురాలు రాఘవమ్మ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థులను మండల విద్యాధికారులు వెంకటరామిరెడ్డి వెంకటసుబ్బయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయబృందం అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి వెంకటసుబ్బయ్య విద్యార్థులకు మెమంటోలను బహూకరించి, ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చూపిన ప్రతిభ పట్ల వారి తల్లిదండ్రులు,గ్రామపెద్దలు హర్షం వ్యక్తంచేశారు.

## కార్యదర్శులతో సమీక్ష సమావేశం..

గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచనలిస్తున్న ఎంపీడీవో .....



**చాగలమర్రి ,07( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలోని వీర గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక అధికారి తాహిర్ హుస్సేన్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు, ఇస్తూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను తెలియజేశారు. ప్రజా ప్రతినిధుల పాలన ముగియడంతో గ్రామపంచాయతీ లోని సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి సంక్షేమానికి, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. కార్యాలయాలకు వేళకు హాజరు కాని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వేసవికాలం దృష్ట్యా, సాగునీటి ,త్రాగునీటి, సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వేసవి కాలతాపానికి ప్రజల గురి కాకుండా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిచే తగు సూచ నలు ఇప్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ ఈవో, సచివాలయ సిబ్బంది శాఖ డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి మండలంలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రేమా అబిమానం చూపిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ



**బనగానపల్లె ప్రతినిది ప్రజాజ్యోతి ఎప్రిల్ = 7** బనగానపల్లె నియోజకవర్గం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణ బీసీ ఇందిరమ్మ బనగానపల్లి నుంచి నంద్యాల కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు గోనవరం వద్ద చెడిపోవడం వల్ల ప్రయాణికులు రోడ్డుపై మండు టేండలో నిలబడాల్సి వచ్చింది. అదే సమయానికి ఆ మార్గంలో కారులో వెళుతున్న బీసీ ఇందిరా రెడ్డి ఈ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు .సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రయాణికులకు వెంటనే మరో బస్సు అందేలా ఏర్పాట్లు చేసి ప్రయాణికుల పై ప్రేమా అబిమాణం చూపించిన బీసీ ఇందిరమ్మ

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

---- కళాశాల ప్రిన్సిపాల్ కె. ప్రవీణ




**హోళగుంద, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి న్యూస్ -** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. ప్రవీణ తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ నెల 6వ తేదీ నుండి కళాశాలలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.మొదటి విడత అడ్మిషన్లు జూన్ 1వ తేదీ వరకు కొనసాగుతాయనీ, కళాశాలలో ఎం పి సి, బై పి సి, సి ఈ సి, ఎం ఈ సి గ్రూపులలో ప్రవేశాలు పొందవచ్చు అని అన్నారు.విద్యార్థులు తెలుగు లేదా ఇంగ్లీష్ మీడియంలో చేరవచ్చు అని అన్నారు.ఆసక్తి గల విద్యార్థులు వెంటనే కళాశాల కార్యాలయంలో సంప్రదించి అప్లికేషన్లు తీసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. ఉత్తమ వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో కూడిన ప్రభుత్వ కళాశాలలో చేరి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## కరకగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు చిరు సన్మానం



**కూనవరం ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి )** కూనవరం మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్స్ పదవులు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాలకవర్గ సభ్యులకు గ్రామపంచాయతీ సిబ్బంది వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. వారు చేసిన గ్రామపంచాయతీ గ్రామాల అభివృద్ధికి గ్రామస్తులు చిరు సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. వారికి దు సాల్వతో సత్కరించి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ నూప.వెంకన్న బాబు మడకం. పున్నమ్మ. సోడి లక్ష్మి కరక వెంకయ్య కొమరం బజార్ . వార్డ్ మెంబర్స్. మాజీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ కరక సతీష్ కరక పవన్ కుమార్ వార్డ్ మెంబర్ (బిజెపి మండల అధ్యక్షులు) కరక సాంబయ్య. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులుహాజరయ్యారు

## ఆరోగ్యానికి మించిన సంపద లేదు



**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి, శ్రీరామ్, ఏప్రిల్ 07:** "భగవంతుడు ప్రసాదించిన అన్ని సంపదలలోకన్నా ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదు" అని జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం.డి. మునీమ్ పేర్కొన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చింతకొమ్మదిన్నె మండలంలోని జెడ్పీహెచ్ఎస్ మూలవంక ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుత యాంత్రిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన ఆహారపు అలవాట్లు, నిత్య వ్యాయామం, తగిన విశ్రాంతి వంటి మంచి అలవాట్లను అలవరచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అందుకే మన పెద్దలు "ఆరోగ్యమే మహాభాగ్యం" అని చెప్పారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సరస్వతి మాట్లాడుతూ, ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన కలలను సాకారం చేసుకోవచ్చని, తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, రాజు, సత్తార్, ఫైజీ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి సదస్సు కు తరలిరండి

యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు
పండా కృష్ణయ్య



**చింతూరు ఏప్రిల్, 7 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫేడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోలవరం జిల్లా కేంద్రంలోని రంపచోడవరం 12 ఏప్రిల్ 2026 న జరిగే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతం చేయడానికి సంబందించి చింతూరు డివిజన్ కేంద్రంలోని యుటిఎఫ్. భవనం లో నాలుగు మండలాల అత్యవసర ప్రాంతీయ కార్యవర్గ సన్నాహక సమావేశం పోలవరం జిల్లా గౌరవ అధ్యక్షులు పండా కిష్టయ్య అధ్యక్షతన జరిగింది.ప్రాంతీయ కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శియు. వెంకటనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులకు,మంత్రులకు ప్రాతినిధ్యం చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలను మరోమారు ప్రభుత్వం దృష్టికి, గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి తీసుకోచ్చే నిమిత్తం 6వ రాష్ట్ర స్థాయి గిరిజన విద్యా సదస్సు ను 12 ఏప్రిల్ 2026 ఆదివారం జరిగే సదస్సు కు గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు హాజరు కావాలని కోరారు.నాలుగు మండలాల అధ్యక్ష/ ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ అద్వర్యంలో మెగా హెల్త్ క్యాంపులు

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ అవగాహన శిబిరాల నిర్వహణ.

### 1,300 మందికి పైగా లబ్ధిదారులకు సేవలు.

**ముత్తుకూరు, ఏప్రిల్ 7( ప్రజా జ్యోతి)** భారతదేశంలోని అతి పెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ అమలు భాగస్వాములతో కలిసి జిల్లాలో పలు ఆరోగ్య అవగాహన శిబిరాలు, వైద్య సహాయ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంది. సామాజిక సంక్షేమం, నివారణ ఆరోగ్య సంరక్షణ మరియు సమ్మిళిత అభివృద్ధి పట్ల ఎస్.ఈ.ఐ.ఎల్ యొక్క నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య దినోత్సవకార్యక్రమాల ద్వారా, ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ దాదాపు 1,300 మంది లబ్ధిదారులను విజయవంతంగా చేరుకుంది. ఎస్.ఈ.ఐ.ఎల్, అపోలో టెలిమెడిసిన్ నెట్‌వర్కింగ్ ఫౌండేషన్ సహకారంతో ఎం.పి.యు.పి. పైనంపురం పాఠశాలలో ఆరోగ్య అవగాహన సదస్సును, సేవామొబ్ భాగస్వామ్యంతో అనంతవరం గ్రామంలోసామాజిక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. ప్లాన్ ఇండియా సహకారంతో ముత్తుకూరు, టీపీ గూడూరు మండలాల్లోని 24 అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించినారు. మంగళవారం ప్రాజెక్టు సి ఈ ఓ జన్మేజయ మహాపాత్ర మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, సమాజంలోని అణగారిన వర్గాలకు అవసరమైన ఆరోగ్య సేవలను అందించడానికి విశ్వసనీయ సంస్థలతో



భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని తెలిపారు . జ్ఞానం, సంరక్షణ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలకు ప్రాప్యత కల్పించడం ద్వారా సమాజాలను శక్తివంతం చేసి, దీర్ఘకాలిక సామాజిక ప్రభావాన్ని సృష్టించాలనే నిబద్ధతను ఈ కార్యక్రమాలు ప్రతిబింబిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమాలు నివారణ ఆరోగ్య సంరక్షణ, ముందస్తు జోక్యం, మరియు సామాజిక భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తాయని సీఈవో తెలిపారు.

# పంటసాగు పై శిక్షణ కార్యక్రమం

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** మండలంలోని తీమర గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కే సింహాచలం జిల్లా వ్యవసాయ సాంకేతికత యాజమాన్య సంస్థ సౌజన్యంతో రబీ మరియు వేసవి పంటలలో పంటలలో చేపట్టవలసిన సాగు పద్ధతులు మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు మొక్కజొన్న పెసర, మినుము రాగులు నువ్వు పంటలులో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి సవివరంగా రైతులకు వివరించారు తదుపరి క్షేత్ర పరిశీలన జరిపి శిలీంద్రాలు మరియు తెగుళ్ల వల్ల ప్రధానంగా కలిగే 50% వరకు నష్టాలను నివారించడానికి మొక్కజొన్న పంట కోతానంతర నిర్వహణ చాలా కీలకం. ముఖ్యమైన చర్యలలో పంట పరిపక్వతకు వచ్చినప్పుడు 30-35% తేమ కోయడం, టార్పాలిన్‌లపై 12.5--13.5% తేమ వచ్చే వరకు ఆరబెట్టడంచేయాలని తెలియజేశారు. పెసర మినుము ఐదు శాతం పూత వచ్చు సమయంలో 13 0 45 పొటాషియం నైట్రేట్ ఏడు గ్రాములు లీటర్ నీటికి కలిపి 200 లీటర్ల ద్రావణం పిచికారి





చేసుకున్నట్లయితే మంచి దిగుబడి సాధించుకోవచ్చు అని తెలియజేశారు అదే విధంగా రాగులు సాగు చేసే రైతులు వెదజల్లు పద్ధతి లేదా గులి రాగి పద్ధతిలో సాగు చేసుకున్నట్లయితే అత్యధిక దిగుబడులు సాధించుకోవచ్చని తెలియజేశారు. నువ్వులో ఆకు ముడత మరియు కాయతొలుచు పురుగు తొలిదశలో చిన్న గొంగలి పురుగులు రెండు మూడు ఆకులను కలిపి గూడుచేసి లోపలి నుండి ఆకుల్లోని పచ్చని పదార్థాన్ని గోకి తినటం వలన ఆకులు ఎండిపోతాయి. పురుగులు ఎదిగిన కొద్దీ ఎక్కువ ఆకులను కలిపి గూడుగా చేసుకొని ఆకులను తింటాయి. మొగ్గ దశలో మెగ్గలను, పూతలను, కాయలలోని లేత గింజలను తింటూ పంటకు నష్టం చేస్తాయి. నివారణకు గాను ఆకుల్లో గూడు కట్టుకొని ఉన్న గొంగలి పురుగులను ఏరి నాశనం చేయాలి. 5% వేపకషాయం 5 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2.0 మి.లీ. లేదా కార్బరిల్ - 2.0 గ్రా. లేదా సైపర్మెత్రిన్ 0.2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కిరణ్ కుమార్ రైతులు బెండి రామారావు పుచ్చల రామారావు ,దండుగుల దాలినాయుడు పసల పాపారావు ,గేదెల నూకయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల నిర్లక్షంగ వ్యవహరించిన విద్యుత్ అధికారిని సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ శివకుమార్ డిమాండ్**



**ప్రజా జ్యోతి- ఏప్రిల్ 7** బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి గ్రామం వద్ద ఉన్న శ్రీ అచలానంద ఆశ్రమం వద్ద 33 లెవెన్ కేవీ విద్యుత్ వైర్ కారణంగ మరణించిన కార్తీక్ మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, రెబ్బ నరసింహులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు రాహుల్ బృందం సందర్శించి మృతదేహానికినివాళి అర్పించి కార్తీక్ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా,దర్శి మండలం బోట్లపాలెం గ్రామానికి చెందిన కార్తీక్ అనే విద్యార్థి ఆచలానశీద ఆశ్రమంలో ఉంటూ బ్రహ్మంగారిమఠంలో ఉన్న దీప్తి ప్రైవేట్ హై స్కూల్ నందు 8.వతరగతి చదువుకుంటున్నాడని సోమవారం రాత్రి స్నానానికి వెళ్లిన కార్తీక్ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంకారణంగక్రిందకు వేలాడుతున్న 33 లెవెన్ కె.వి వైర్లను తగులుకొని మరణించడం దురదృష్టకరమని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని తన కుటుంబానికి అండగ నిలవాల్సిన విద్యార్థి అధికారుల నిర్లక్యానికి బలికావటం బాధాకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు, పేదరికం కారణంగ అచలానంద ఆశ్రమం లో ఉంటు అక్కడ సేవచేస్తూ రాష్ట్రీ లోని వివిధ ప్రాంతాలకు చెందిన 23 మంది విద్యార్థులు బ్రహ్మంగారిమఠంలో చదువుకుంటున్నారని వారి ఆలనా పాలన ఆశ్రమ నిర్వాహకులు చూస్తున్నారని వారు గుర్తు చేశారు. ఆశ్రమం దగ్గర ఏర్పాటు చేసిన కులాయి దగ్గర స్నానం చేసి వస్తానని వెళ్లిన కార్తీక్ కేవలం అధికారుల నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం కారణంగానే మరణించారని వారు ఆరోపించారు. నీటి కులాయికి 15,20 అడుగుల దూరంలోనే 33 11 కేవీ వైర్లు కేవలం ఏడడుగుల ఎత్తులో కిందికి వేలాడుతున్నాయని ఆశ్రమ నిర్వాహకులు అనేకమార్లు సంబదిత విద్యుత్ ఏఈ గారి దృష్టికి తెచ్చిన సమస్యను పరిష్కరించకపోగా నిర్లక్ష్యంగ దాటవేశాడని ఆశ్రమంలో పనిచేస్తున్నపలువురు సిబ్బంది తెలిపారని వారన్నారు, అక్కడ వేలాడుతున్న విద్యుత్ వైర్లు ఏ రకంగా ఎవరికీ ఉపయోగంలో లేవని అటువంటి వైర్లను తొలగించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగ వ్యవహరించి విద్యార్థి మరణానికి కారణమైన సంబంధిత అధికారిని సస్పెండ్ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆశ్రమం నిర్వాహకులు సరైన పర్యవేక్షణ నిర్వహించడం లేదని భద్రతా చర్యలు కూడాలేవని సోమవారం రాత్రి సమయంలో బాలుడు చనిపోతే మంగళవారం ఉదయం వరకు గుర్తించక పోవటాన్ని, ఇక్కడ ఉన్న పనిచేయనిసీసీ కెమెరాలు చూస్తే అర్థమవుతుందని వారన్నారు, 23 మంది వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులే కాక నిరంతరం వందల మంది పండుగ సందర్భాలలో వేలమంది భక్తులు యాత్రికులు ఇక్కడికి వస్తుంటారని ఇటువంటి ఆశ్రమంలో నిరంతరం పర్యవేక్షణ అవసరమని ఆ లోపం స్పష్టంగాకనిపిస్తుందని వాటి పట్ల ఆశ్రమ నిర్వాహకులు దృష్టి పెట్టాలని వారికి సూచించారు మృతుడి కుటుంబానికి విద్యుత్ డిపార్ట్ మెంట్, ఆశ్రమ నిర్వాహకులు ప్రభుత్వం నుండి 50,లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేయాలని వారు డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు తలెత్తకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు

## ఏ.బి.ఎన్ కార్యాలయం పై దాడిని ఖండించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** ఏ.బి.ఎన్ కార్యాలయం పై జరిగిన దాడిని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, గుంతకల్లు మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గుత్తి పామిడి మండలాలు ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. మీడియాపై దాడులు అప్రజాస్వామికమని వారు పేర్కొన్నారు. ప్రజాస్వా మ్య వ్యవస్థపై నమ్మకం ఉన్న రాజకీయ శక్తులు భౌతిక దాడులకు పాల్పడవని అన్నా రు. ఏదైనా మీడియా ప్రసారా లపై అభ్యంతరం ఉంటే, దాని ని చట్టబద్ధ మార్గాల ద్వారా వ్యక్తపరచాలని సూచించారు. స్వయంగా ఒక మీడియా సంస్థను నిర్వహిస్తున్న రాజకీ య నాయకుడి పార్టీ ఈ విధ మైన దాడులకు పాల్పడడం అత్యంత గర్హనీయమని వారు విమర్శించారు. అమరావతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తినం దుకు మీడియా గొంతు నొక్కా లని ప్రయత్నించడం పిరికి పంద చర్య అని మండిపడ్డా రు. ఐదేళ్ల పాటు అధికార బలంతో ఒత్తిళ్లు తీసుకువ చ్చినా లొంగని ఆంధ్రజ్యోతిని ఇప్పుడు దాడులతో భయ పెట్టాలని చూడటం అవివేక మని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ మీడియా స్వేచ్ఛ పై దాడి అని, ఇటువంటి చర్యలను సభ్య సమాజం ఏ మాత్రం సహించదని స్పష్టం చేశారు.

## వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ లో జరిగిన ఘటనపై తక్షణమే వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యజమాని వెంకట్రాముడు పై ఫోక్సో, క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి



**నంద్యాల ఎప్రిల్ = 7 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ లో ముగ్గురు విద్యార్థులు ఒక విద్యార్థిని మధ్య జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి ఎఐయస్ ఎఫ్ విద్యార్థినిలకు రక్షణ కల్పించలేనటువంటి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి, స్కూల్ యాజమాన్యం గుర్తింపును రద్దు చేయాలి విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేసిన నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లో ఉన్నటువంటి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్లో ఒక వింత ఘటన జరిగితే ఇంతవరకు కన్నెత్తి చూడని యం ఆర్ ఒ .యం ఇ ఒ లు వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ పై ఎందుకు విచారణకు వెళ్లలేదు? ఎందుకు డిఇఓ ఎంఈఓ ఇంతవరకు స్పందించ లేదు? విద్యాశాఖ అధికారులను ప్రశ్నించిన ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యం నుండి డీఈవో, ఎంఈఓలకు ఎంత ముట్టిందో చెప్పాలి నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల అక్రమ దోపిడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన డి ఇ ఒ జనార్దన్ రెడ్డిని సస్పెండ్ చేయాలి ఎటువంటి మౌలిక సదుపా యాలు లేనటువంటి, మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించలేనటువంటి, చిన్నపిల్లలపై బాధ్యత లేనటువంటి,డబ్బు సంపాదన ధ్యేయంగా స్కూల్ నిర్వహిస్తూ, ఏ అధికారి వచ్చిన డోంట్ కేర్ అంటూ ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాల నిర్వహిస్తున్నటువంటి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యంపై మామూళ్ల మత్తు వీడి డీఈవో ఎంఈఓలు చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రేపు స్కూలు ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి తెలిపారు. వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్లో ముగ్గురు విద్యార్థులు మరియు ఒక విద్యార్థిని మధ్య చెప్పుకోలేనటువంటి ఘటన జరిగితే ఇంతవరకు విద్యాశాఖ అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ప్రశ్నించారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు జిల్లా విద్యాశాఖ అధికారులకు మండల విద్యాశాఖ అధికారులకు డబ్బులు ఇస్తే ఏం జరిగినా పట్టించుకోరా? ఎటువంటి చర్యలు తీసుకోరా? అని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రశ్నించారు. కావున తక్షణమే వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ లో జరిగినటువంటి సంఘటన పైన డీఈఓ ఎంఈవోలు విచారణ చేపట్టకపోతే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## కంబదూరు లో అంగరంగ వైభవంగా శ్రీకమల మల్లేశ్వర స్వామి రథోత్సవం



**కంబదూరు, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని శ్రీకమల మల్లేశ్వర స్వామి సన్నిధిలో మంగళవారం 61 వ రథోత్సవ వేడుకలను భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మల్లేశ్వర స్వామి ఆలయం నుండి ఆ గ్రామ పురవీధుల వెంబడి రథాన్ని లాగుతూ ఉత్సవాలను నిర్వహించారు.ప్రతి ఏడాది శ్రీరామ నవమి అనంతరం జరుపుకున్న విధంగానే ఈ ఏడాదిలో కూడా సాంప్రదాయ పద్ధతి లో స్థానిక లైబ్రరీ దగ్గర రథ లాగుడు కార్యక్రమాన్ని చేపట్టారు.రథోత్సవ ఉత్సవాలను తిలకించడానికి విశేష సంఖ్య లో భక్తాదులు ,మహిళలు తండోపతండాలుగా తరలి వచ్చారు. విచ్చేసిన భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను నిర్వాహకులు సమకూర్చారు. ఎస్ఐ లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో శాంతి భద్రతల కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## పార్లమెంటేరియన్ దిలీప్ రే రాజ్యసభ ప్రమాణ స్వీకారానికి హాజరైన కోగంటి సత్యం...!!



**జి.కొండూరు/ఒరిస్సా :( ఏప్రిల్ 7,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం (సత్యనారాయణ )సోమవారం ఒరిస్సాకు చెందిన ప్రముఖ రాజకీయ దిగ్గజం మాజీ పార్లమెంటేరియన్ సభ్యులు దిలీప్ రే రాజ్యసభ ప్రమాణ స్వీకారానికి కోగంటి సత్యనారాయణ (సత్యం)మరియు అలంకార్ హోటల్ ప్రొప్రైటర్ గొట్టుముక్కల రామకృష్ణ హాజరై రాజ్య సభ్యులు దిలీప్ రే కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు దిలీప్ రే కోగంటి సత్యనారాయణ కు సాదార స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజ్యసభ సభ్యులు పార్లమెంటేరియన్ దిలీప్ రే, కోగంటి సత్యనారాయణ కి,రామకృష్ణకి తన ఇంటికి తీసుకెళ్లి తేనేటి విందు ఇచ్చారు. అనంతరం కోగంటి సత్యం ఒరిస్సా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు మన్మోహన్ కమల్ ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## దక్షత కి విక్కీ ఫౌండేషన్ తరుపున శుభాకాంక్షలు



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 7 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** కోవెలకుంట్ల మండలం గుంజలపాడు గ్రామ వాస్తవ్యులు ముక్కమళ్ల మాధవ రెడ్డి గారు చిన్మయి శ్రీ గార్ల కూతురు ముక్కమళ్ల దక్షిత రెడ్డి మొదటి పుట్టిన రోజు సందర్భంగా మంగ్లవారం కోవెలకుంట్ల విక్కీ ఫౌండేషన్ అధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నదానం చేశారు కావున చిట్టితల్లి దక్షిత కి విక్కీ ఫౌండేషన్ తరపున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# రాజమండ్రిలో డ్రాగన్ బోట్ లీగ్ లోగోను ఆవిష్కరించిన కూటమి నేతలు

శాప్ చైర్మన్ రవి నాయుడు
స్పోర్ట్స్ శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** సాంస్కృతిక నగరి రాజమండ్రి మరో అంతర్జాతీయ క్రీడా వేదికకు సిద్ధమవుతోంది. నగరంలోని హోటల్ మంజీరా సరోవర్ ప్రీమియంలో నిర్వహించిన కార్యక్రమంలో '1ర అంతర్జాతీయ డ్రాగన్ బోట్ లీగ్ - 2026' కు సంబంధించిన అధికారిక లోగో మరియు జెర్సీని శాప్ (శాప్ ) చైర్మన్ రవి నాయుడు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మరియు ఇతర ప్రజాప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు.

**క్రీడా హబ్‌గా రాజమహేంద్రవరం**

ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, రాజమండ్రిని అంతర్జాతీయ క్రీడా హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**కేంద్ర నిధులు:**

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చొరవతో 'ఖేలో ఇండియా' పథకం కింద కేంద్రం నుండి భారీగా నిధులు రాబట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

**స్థానిక సహకారం:**

నగర క్రీడాభివృద్ధికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అందిస్తున్న సహకారాన్ని ఆయన కొనియాడారు.

**పోటీల విశేషాలు**

ఈ అంతర్జాతీయ లీగ్‌లో క్రీడాకారుల సందడి భారీ స్థాయిలో ఉండబోతోంది.అంతర్జాతీయ ప్రాతినిధ్యం: సుమారు 12 దేశాల నుండి దాదాపు 1,000 మంది అంతర్జాతీయ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.

**జాతీయ క్రీడాకారులు:**

దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తరలిరానున్నారు. "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోంది. 2036 ఒలింపిక్స్‌లో భారతదేశం సాధించే పతకాల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 10% ఉండాలనే లక్ష్యంతో మేము ముందుకు సాగుతున్నాం."

**--- రవి నాయుడు, శాప్ చైర్మన్**

పాల్గొన్న ముఖ్య అతిథులు ఈ కార్యక్రమంలో క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ పలువురు పాల్గొన్నారు. దగ్గుబాటి పురందేశ్వరి -- రాజమండ్రి పార్లమెంటరీ సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) -- రాజమండ్రి సిటీ శాసనసభ్యులు సోము వీర్రాజు -- ఎమ్మెల్సీ బొడ్డు వెంకటరమణ చౌదరి -- రూడా చైర్మన్ కొవ్వాసు జగదీశ్వరి -- శాప్ డైరెక్టర్ ఈ కార్యక్రమంలో




శాప్ ఇతర డైరెక్టర్లు, క్రీడా శాఖ అధికారులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ డ్రాగన్ బోట్ లీగ్ నిర్వహణ ద్వారా గోదావరి తీరంలో క్రీడా పర్యాటకం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫైల్ నెంబర్ 3 ఫోటో రైట్ అప్. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు.

కమనీయంగా చండీయాగం.



**ముత్తుకూరు ,ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ జాతర మహోత్సవంలో మంగళవారం ఆలయం వద్ద గ్రామస్తులు ఆధ్వర్యంలో అమ్మవారి చండీయాగం కార్యక్రమాన్ని వైభవంగా చేశారు. సతీ సమేతంగా పలువురు దంపతులు సాంప్రదాయక దుస్తులు ధరించి యాగంలో పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది జాతర కమిటీ సభ్యులు పర్యవేక్షణలో చండీయాగం కార్యక్రమం తో పాటు విశేషమైన పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం జరిగింది. ఇదిఇలా ఉండగా సాయంత్రం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గ్రామ దేవత పోలేరమ్మను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్....ఎంపీ కేసినేని చిన్ని చేతుల మీదుగా పినపాకలో 9వ తేదీ విగ్రహావిష్కరణ...!!

టిడిపి మండల పార్టీ అధ్యక్ష-కార్యదర్శుల పిలుపు...!!




**జి.కొండూరు :( ఏప్రిల్ 7,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వర రావు):** మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మరియు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని చేతుల మీదుగా ఈనెల 9వ తేదీన గురువారం సాయంత్రం 6 గంటలకు పినపాక గ్రామంలోని నూతనంగా నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సృష్టికర్త దివంగత నందమూరి తారక రామారావు అలాగే పినపాక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ రామారావు విగ్రహాలను ఎంపీ,ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించబడునని మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మరియు మండల పార్టీ కార్యదర్శి లంకా నాగేశ్వరరావు (నాని) పత్రికా తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలలోనే పార్టీ అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే సాధ్యపడిందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ఉండటానికి ఇల్లు,తినటానికి తిండి,కట్టుకునేందుకు బట్ట అనే నినాదంతో పాలన సాగించారన్నారు. కేజీ బియ్యం రెండు రూపాయలకే పంపిణీ చేసిన ఘనత ఎన్టీ రామారావుకి సాధ్యపడిందన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ రామారావు తెలుగుదేశం పార్టీ పెరుగుదల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆనాటి ఎన్టీ రామారావు నుండి నేటి చంద్రబాబు వరకు వేములకొండ రామారావు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారన్నారు.

## గ్రామస్థాయిలో జనసేనపార్టీని పటిష్టపరిచేందుకు నిర్విరామంగా కృషి!..

సమావేశంలో పోలవరం నిర్వాసితుల ప్రస్తావన!..
గ్రామాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకోసం అధికారులు పనిచేయాలి!..
జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..





**వి.ఆర్.పురం,ఏప్రిల్7(ప్రజాజ్యోతి ప్రతినిధి)**గ్రామస్థాయిలో జనసేన పార్టీని పటిష్టపరిచేందుకు కార్యకర్తలు, నాయకులతో చర్చించామని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టం చేశారు.మంగళవారం యూత్ నాయకులు ముంజపు సాయిరాం, పెదపెట్ల పవన్ కళ్యాణ్,అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మాట్లాడుతూమండలంలోనినెలకొన్న పలుసమస్యలు, అభివృద్ధికార్యక్రమాలు,పోలవరం నిర్వాసితుల ఇంటివిలువ సొమ్ములు విడుదల విషయంలో కొంతమంది అధికారుల తీరు,అభ్యంతరంగా ఉందని ఆరోపించారు. తక్షణమే పోలవరం నిర్వాసితుల సమస్యల పరిస్కారందిశగా అధికారులు పనిచేయాలని, సూచించారు. జనసేనపార్టీ, సభ్యత్వ నమోదు 20లక్షల దాటిన విషయంపై, ఆయన సంతోషం వ్యక్తం చేశారు.సర్పంచుల పదవీకాలం గడువుముగిసిన సందర్భంగా నియమించబడిన ప్రత్యేక అధికారులువిధులపై,అద్భుతంగా పనిచేయాలని కోరారు. రాబోయే పంచాయతీ ఎన్నికలదృశ్యా గ్రామస్థాయిలో పార్టీబలోపేతంపై పూర్తిస్థాయిలో చర్చించడం జరిగిందని వివరించారు.ప్రతీ పంచాయతీలో సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, డ్రైనేజీలు,రోడ్లు,నీటిసరఫరా వంటిచాలా సమస్యలు ఉన్నాయని,తమ దృష్టికి వచ్చిందని, సర్పంచుల పదవీకాలం ఎలాగోముగియడంతో ప్రత్యేక అధికారులు బాధ్యతతీసుకొని పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిందిగా ఆయనకోరారు.మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి బాగుల అంజనరావు, మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల విషయంలో కొంతమంది అధికారులు చులకన భావంతో చూస్తున్నారని, సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం పూర్తిగా లబ్ధి చేయాలని చూస్తుందని అధికారుల అలసత్వంతగదన్నారు.ఇంటి నమూనాసొమ్ము విషయంలో నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారని,కొందరి ఇంటివిలువ నమూనా నోటీసులు కూడా అందలేదని నిర్వాసితులను మనోవేదనకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు.యూత్ నాయకులు ముంజపు సాయిరాం,పెదపెట్ల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం 20 లక్షల సభ్యులను దాటి విజయవంతంగా దూసుకెళ్తుందని మరొక్కమూడు రోజుల సమయం ఉందని, మండలంలో ఇంకాచేయించుకోవలసిన జనసైనికులు,అభిమానులు ఉద్యమి క్రియాశీలక సభ్యత్వాలు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా పంచాయతీ ఎన్నికలలోపు గ్రామస్థాయిలో జనసేనపార్టీ బలోపేతం కొరకు ప్రతిఒక్క జనసైనికులు, నాయకులు కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు.ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్,మండల సహాయ కార్యదర్శి మాచర్ల వేణుబాబు,కోట్ల రాజిరెడ్డి,ములకాల కృష్ణ,కారం సీతారామయ్య, అందెల కృష్ణారెడ్డి,కారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సూరేపల్లెలో సీఎం సభ ఏర్పాట్లపై అధికారుల పర్యవేక్షణ

పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలి: కలెక్టర్



**బాపట్ల ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల జిల్లా సూరేపల్లె గ్రామంలో గురువారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సమీక్షించారు.రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగే ప్రదేశంలో హెలిప్యాడ్, ప్రజావేదిక నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ పర్యటనలో ఎమ్మెల్యే నక్క ఆనందబాబు, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఆర్డీవోలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ల నిర్లక్ష్యం.. కడుపు కోసి, కుట్లు వేసి 'మా వల్ల కాదు' అని చేతులెత్తేసిన వైనం...!



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)ప్రతినిధి .బోర శివారెడ్డి.** పిఠాపురంవైద్యో నారాయణో హరిః... అనాల్సిన చోట.. వైద్యుల నిర్లక్ష్యం నిలువునా వంచించింది. ఆపరేషన్ చేస్తామని నమ్మించి, తీరా పొట్ట కోసిన తర్వాత తమ వల్ల కాదంటూ...! మళ్ళీ కుట్లు వేసి పంపేసిన ఘటన పిఠాపురం బి హాస్పిటల్‌లో కలకలం రేపుతోంది.

**సంఘటన వివరాలు:**

శంఖవరం మండలానికి చెందిన ఓ మహిళ కడుపులో కణితుల సమస్యతో ఈ ఆస్పత్రిలో చేరారు. స్కానింగ్ రిపోర్టులు చూసిన వైద్యులు ఆపరేషన్ తప్పనిసరని చెప్పారు. బంధువుల అనుమతితో థియేటర్‌కు తీసుకెళ్లి పొట్టను కోసిన డాక్టర్లు.. లోపల పరిస్థితి చూసి షాక్ తిన్నారు. ఇక్కడ సర్జరీ చేయడం వీలు పడదని నిర్ణయించుకుని, ఏమీ చేయకుండానే తిరిగి కుట్లు వేసేశారు.

**ప్రశ్నిస్తున్న బాధితులు:**

"స్కానింగ్ చేసినప్పుడే లేని జ్ఞానం.. కడుపు కోసిన తర్వాత వచ్చిందా?" అని బాధితురాలి బంధువులు మండిపడుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను వేరే మెడికవర్ హాస్పిటల్కు తరలించారు.

## "సంతకం పెట్టాలంటే డబ్బులా దేవరపల్లి సచివాలయంలో అవినీతి ఆరోపణలు.



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి మండలంలోని దేవరపల్లి గ్రామ సచివాలయంలో అవినీతి ఆరోపణ లు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు సులభంగా ప్రభుత్వ సేవలు అందించాల్సిన సచివాలయ వ్యవస్థలోనే లంచాల డిమాండ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.స్థానికుల వివరాల ప్రకారం, సచివాలయంలో ఏ పని అయినా పూర్తి చేయించుకోవాలంటే ముందుగా డబ్బులు చెల్లించాల్సిందేనని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా తీర్మానాలపై సంతకాలు పెట్టించుకోవాలన్నా, జనన--మరణ ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నా లంచం తప్పనిసరిగా అడుగుతున్నాడని బాధితులు చెబుతున్నారు. "డబ్బులు ఇస్తేనే ఫైల్ కదులుతుంది... లేదంటే రోజులు తరబడి పెండింగ్‌లో ఉంచుతున్నారు" అంటూ ఒక బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు "వాస్తవాలు, నిబంధనలు పక్కనపెట్టి డబ్బు ఇస్తే ఏ పని అయినా చేస్తారు" అని ఆరోపిస్తున్నారు.ఈ సచివాలయ సెక్రటరీపై ఇప్పటికే అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత జారీ చేసిన సర్టిఫికెట్లను ఒకసారి సమగ్రంగా పరిశీలిస్తే అవినీతి వ్యవహారం పూర్తిగా బయటపడుతుందని ప్రజలు అంటున్నారు.సాధారణ ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సిన వ్యవస్థలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, ఆరోపణలు నిజమైతే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.సచివాలయ వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకం దెబ్బతినకుండా ఉండాలంటే ఇటువంటి అవినీతి చర్యలను అరికట్టడం అత్యవసరమని స్థానికులు సూచిస్తున్నారు.

## ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి



**బుట్టాయగూడెం ఏప్రియల్ 07 (ప్రజా జ్యోతి):**-ఆకివీడులో గొంతమ్మ గుడి పగలుకొట్టి అదే స్థానంలో రామాలయం కడతామంటు గ్రామస్తులను రెచ్చగొట్టి దళితులపై అక్రమ కేసులు పెట్టిస్తున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లి ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు పై ఎస్సి ఎస్టి అట్రాసిటి పెట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఏలూరు జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ అన్నారు.మంగళవారం మండల కేంద్రము లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ఆకివీడులో అక్రమ పద్ధతిలో తన అనుచరులతో గుంతలమ్మ గుడి స్థానంలో రాముల వారి గుడి ప్రతిష్ట చేస్తామని రాజకీయ అహంకారంతో మాట్లాడుతూ దళితులపై అక్రమ కేసులు పెట్టించి అరెస్టు చేయించి భయభ్రాంతులకు గురిచేస్తున్న రఘురామ కృష్ణంరాజు పై ఎస్సి ఎస్టి అట్రాసిటి కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఉపసభాపతికి పూర్తిగా అండగా ఉండటం వల్లే దళిత పేదలపై దుర్మార్గమైన పద్ధతిలో దాడులు చేయిస్తున్నారని ఆయన విమర్శించారు.శ్రీరామడి గుడి సాగుతో అక్రమాలు చేస్తూ హిందూ మతతత్వాన్ని రెచ్చగొడుతున్న రఘురామ కృష్ణంరాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫ్రాన్సిస్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను పరిశీలించి అక్రమంగా అరెస్టు చేసిన దళిత పేదలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో దళిత పేదలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఏలూరు జిల్లా కమిటి సభ్యులు బి డేవిడ్ రాజు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలంకలో రూ.97.52 కోట్ల అభివృద్ధి పనులపై ఎంపీ సమీక్ష



**బాపట్ల ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సూర్యలంక తీర ప్రాంతంలో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అధికారులకు సూచించారు. మంగళవారం తీర ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, గతంలో సూచించిన మార్పులు అమలులో ఉన్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పర్యాటకులకు అనుకూల వాతావరణం కల్పించేలా ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణకు ఇసుక తరలిస్తే ఖేల్ ఖతం.. దుకాణం బంద్!




**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తాటాకులగూడెం వద్ద నూతనంగా ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

**24 గంటల నిఘా – కఠిన తనిఖీలు**

ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు, సంబంధిత విభాగాల సిబ్బంది నిరంతరం (24/7) పహారా కాస్తున్నారు. సరిహద్దు దాటి తెలంగాణకు ఇసుకను తరలించే ప్రయత్నాలను అడ్డుకునేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

**రికార్డు స్థాయిలో సీజ్.. కేసులు నమోదు**

అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న క్రమంలో ఇప్పటి వరకు పోలీసు శాఖ సాధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నమోదైన కేసులు – 08 సీజ్ చేసిన లారీలు – 13 స్వాధీనం చేసుకున్న ఇసుక – 89.5 యూనిట్లు "ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు." – పోలీసు అధికారులు, జీలుగుమిల్లి.

**ప్రజలకు విజ్ఞప్తి**

చట్టవిరుద్ధమైన ఇసుక రవాణాకు ఎవరూ సహకరించవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి బాధ్యతాయుత పౌరులుగా సహకరించాలని కోరారు.

## రెచ్చిపోతున్న రేషన్ మాఫియాను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు.



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి . బోరా శివారెడ్డి** అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం స్వాధీనం. అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు. అశోక లైలాండ్ వాహనం సీజ్. గొల్లప్రోలు పోలీస్ అధికారులు సమాచారం మేరకు మంగళవారం అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం ని సుమారు 2.30 గంటల సమయంలో ప్రత్తిపాడు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలిసి స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే గొల్లప్రోలు పోలీస్ అధికారులు విధులు నిర్వహిస్తుండగా సమాచారం మేరకు రెండు టన్నుల పిడిఎస్ రైస్ బడ దోస్త్ వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యంను తరలిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. గొల్లప్రోలు పాయింట్ వద్ద తూకం వేయగా 1200 కేజీలు ఉన్నట్లు ప్రస్తుతం మార్కెట్ విలువ 1 కేజీ – 46.50/- ఉన్నట్టు మొత్తం విలువ 55,800 రూపాయలు అలాగే వ్యాన్ విలువ తో కలిపి 2,55,800 ఉన్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం భోగాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ పాలికి సుధాకర్, వ్యాపార భాగస్వామి అయిన ఊట బుల్లి రాజు నా/శ్రీ చక్ర రావు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సి ఎస్ , డిటి ఇచ్చిన ఫిర్యాదు పై గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాంప్రదాయ క్రీడలు మేలు - జూదాలు, పేకాట వద్దు

**ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు హెచ్చరిక**



**ఎటపాక, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలో ఎవరైనా , ఎంతటి వారైనా జూదాలు పేకాట నిర్వహిస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎటపాక పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా పేకాట కోడి పందేలు నిర్వహిస్తే పోలీస్ స్టేషన్ కు వెంటనే సమాచారం అందించాలని ప్రజానీకానికి సూచించారు. వెంటనే వాటిపై దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. టైం పాస్ కోసం , ఖాళీగా ఉన్నామని పేకాట వంటి జూదాలు ఆడి ఉండలేక పోతున్నామని ఇలా చెబుతూ ఎవరైనా పేకాటలు జూదాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. సాంప్రదాయ క్రీడలైన వాలీబాల్ , క్రికెట్ వంటి ఆటలు ఈ వేసవిలో మంచి ఆటవిడుపునిస్తాయని తెలిపారు. అలాగని బెట్టింగులు వేసిన ఊరుకోబోమన్నారు. ఎటపాక మండలంలో ఏ మారుమూల ప్రాంతాల్లో పేకాట కోడి పందాలు ఆడిన మాకు సమాచారం ఇవ్వండి. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై జి.అప్పలరాజు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తనిఖీలు తూతూ మంత్రంగా... నోటీసులతోనే సరిపెట్టారా?

మామిడి దందాపై అధికారుల తనిఖీలు పేరుకేనా?



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** గార్లదిన్నె మండలం పాత కల్లూరులో వెలుగులోకి వచ్చిన మామిడి రసాయనాల దందాపై అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించినప్పటికీ, అవి కేవలం తూతూ మంత్రంగా మాత్రమే జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండి మొత్తం పరిశీలించినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, అక్కడ జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించడం, ఫుడ్ లైసెన్స్ లేకపోవడంతో నోటీసు జారీ చేయడం వంటి చర్యలకే పరిమితమయ్యారని, అదే సమయం లో మండి వ్యాపారం మాత్రం యథావిధిగా కొనసాగుతుండటం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. నోటీసులు ఇచ్చి వెళ్లిపోతే సమస్య పరిష్కారం అవుతుందా? ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ దందాను వెంటనే నిలిపివేయాలి" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక కేవలం పేపర్ చర్యలతో సరిపెట్టకుండా, సంబంధిత మండి యజమానిపై కఠిన చర్యలు తీసుకుని, అక్రమంగా పండించిన మామిడి పండ్లను స్వాధీనం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ దందాలో ప్రభావశీలుల ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో, ఉన్నతాధికారులు స్వయంగా జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పెద్దకొట్టాల లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు..!

**-జెండా ఆవిష్కరించిన బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి.**



**నంద్యాల ఎప్రిల్ = 7 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్. భాస్కర్** నంద్యాల మండలంలోని పెద్దకొట్టాల గ్రామం లో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను షేక్ మాబాషా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ బలోపేతమే లక్ష్యం: ఈ సందర్భంగా బిజ్జం సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తు న్న బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అమలువుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ పాలనలో దేశం ఉన్నత స్థాయికి చేరుకుని ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసేలా పాలన సాగిస్తున్న ఘనత మోదీ అన్నారు. వికసిత భారత్ వైపు దేశం నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చిరంజీవి రెడ్డి, ఉపాధ్యక్షులు సూపుల రామచంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చాందిని మరియు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ చేపట్టిన వైద్య సిబ్బంది




**తాళ్లపూడి,ఏప్రియల్7, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భం గా డాక్టర్ హారిక గుప్తా మాట్లాడుతూ మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి మరేమీలేదన్నారు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వేసవికాలం దృష్ట్యా వడదెబ్బ కు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ అంశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ థెరిస్సా, సిహెచ్ఓ వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్స్ రాయ్, ఆశాబేగం, మరియు ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు

## నారాయణ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**తాళ్లపూడి, ఏప్రియల్7, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు మూడు దాబాల వీధిలోని నారాయణ స్కూల్ నందు ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విభాగాలలోని యూకేజీ ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అకాడమిక్ ఇయర్ పూర్తిచేసుకుని తదుపరి తరగతి కి వెళ్తున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్ రాంబాబు తెలియ జేసారు వినూత్నమైన కార్యక్రమాన్ని పిల్లలు ఎంతగానో ఆస్వాదించారు కార్యక్రమం లో పాల్గొన్న తల్లిదండ్రులు తమపిల్లలను కన్వోకేషను గౌన్ లో చూసి మురిసిపోయారు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో తమపిల్లలను ప్రోత్సహిస్తున్న నారాయణ మేనేజ్మెంట్ వారికి కృతజ్ఞ తలు తెలియచేశారు విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రోతలను అలరించారు ఈ కార్యక్రమంలో ఏజీఎం పి రామిరెడ్డి, ఆర్ఐ సురేష్ , ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ రాణి ప్రదీపిక, ప్రైమరీ కో ఆర్డినేటర్ సాహిత్య , కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ సుధా, ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ వేణు, వైస్ ప్రిన్సిపాల్ రోజా, అకడమిక్ డీన్ మనోహర్ మరియు బోధన బోధనేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## విధులకు డుమ్మా కొడితే కఠిన చర్యలు ఎంపీడీవో సూర్యనారాయణ..



**కంబదూరు ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని స్థానిక ఎంపిడిఓ సూర్యనారాయణ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, ఏ ఎన్ ఎం లు విధులకు డుమ్మా కొట్టినట్లు తనిఖీ లో తేటతెల్లం అయ్యిందని ఆయన చెప్పారు. అంతేకాకుండా పలు రకాల రికార్డులను పరిశీలించారు. ఇష్టానుసారంగా విధుల్ని నిర్వహిస్తే తగు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. అనుమతి లేకుండా విధులకు డుమ్మా కొడుతున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తానని ఆయన చెప్పారు. సకాలం లో విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆయన అక్కడున్న సిబ్బందికి సూచించారు.

## గిరిజన రైతుల అక్రమ భూకబ్జాలపై కూటమి నాయకులుఆరా.



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 7. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరిమండలం బీంపూలు. గరుగుబిల్లి. గుమ్మకోట రొంపెల్లి ఎన్.ఆర్. పురం గ్రామపంచాయతీల పరిధి గిరిజన గ్రామాలలో గల గిరిజన రైతులు వందలాది ఎకరాల భూములు అక్రమంగాకు కోల్పోయినట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో అనంతగిరి మండల కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు. జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టెం మురళి. బిజెపి అధ్యక్షుడు సోమరాజు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు. మండల క్లస్టర్ ఇంచార్జి బాబి. తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు. క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. తదితరులు మంగళవారం నాడు బీంపూలు. గుమ్మ కోట పంచాయతీలగ్రామాలలో పర్యటన చేపట్టి గిరిజన రైతులసమస్యలను గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ అక్రమ సమస్యలు కూటమి నాయకుల దృష్టికి రావడంతో భూ అక్రమాలపై భూ పోరాటం చేసి గిరిజన రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. హక్కులు ఉండి భూములు కోల్పోయిన రైతులు నేరుగా కూటమి నాయకులను సంప్రదించాలని నాయకులు పిలుపునిచ్చారు. త్వరలో గ్రామాలలో గ్రామ సభ్యులు ఏర్పాటు చేసి శాశ్వత భూ సమస్య పరిష్కారానికి కూటమి కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానిక మండల తెలుగు యువ అధ్యక్షుడు శ్యామ్. పార్టీ నాయకులు వెంకటేష్. సన్నీ బాబు. బిడ్డ లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై దాడికి ప్రయత్నించడం వైసిపి పార్టీ విష సంస్కృతి

**ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు మీడియాకుంటుంది మీడియా ప్రశ్నిస్తే జవాబు చెప్పాలి**

**జనం వైసిపికి ఛీకొట్టిన వైసిపి నాయకులు మారలేదు**

**గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**కుప్పం పరిశీలకులు**

**రాయచోటి ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** హైదరాబాద్ఆంధ్రజ్యోతి కార్యాలయం పై దాడికి ప్రయత్నించడం వైసిపి పార్టీ నీతిమాలిన చర్య అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. బుధవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మీడియాల కథనాల పట్ల నిరసనలు తెలియజేసే పద్ధతి రౌడీయిజం చేయడమా అని వైసిపి నాయకులకు గాజుల ఖాదర్ బాషా సూటిగా ప్రశ్నించారు ఇలాంటి ఫ్యాక్షన్ పాలిటిక్స్ కు ఏబీఎన్ మేనేజింగ్ రాధాకృష్ణ గారు భయపడే రకం కాదని చెప్పారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి గారు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అప్పట్లో ఆంధ్రజ్యోతి కార్యాలయం పై బుల్డోజర్లు పంపించిన ఏబీఎన్ ఆర్కే గారు వెనక్కి తగ్గలేదు అప్పుడు పంపిన బుల్డోజర్ల వెనక్కి వెళ్ళాయి ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు మీడియాకు ఉంటుంది మీడియాకు సమాధానం చెప్పే హక్కు మనకు ఉంటుంది అది మరిచి రౌడీయిజంతో గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే ఇంకా కంఠం గట్టిగా జవాబు ఇస్తుందన్న విషయం వైసిపి నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు జనం ఛీ కొట్టినా కూడా వైసీపీ నాయకులు మారడం లేదు ప్రతి విషయంలోనూ అరాచకాలు సృష్టించి ఇంకా భయభ్రాంతులకు గురి చేయాలనే



ఆలోచన వైసిపి నాయకులు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చెప్పి తెలిపారు విషయంపై ప్రజలు వైసిపి నాయకులకు తగిన గుణపాఠం నేర్పుతారని తెలిపారు.

# ఎన్నిక ఏదైనా... బూత్ స్థాయిలోనే విజయం సాధ్యం

: ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎన్నిక ఏదైనా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలంటే బూత్ స్థాయి వ్యవస్థ పటిష్టంగా ఉండాల్సిందేనని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రతి బూత్ యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బాధ్యతగా పని చేస్తే పార్టీ విజయం అనివార్యమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. బూత్ మేనేజ్‌మెంట్‌నే పార్టీకి అసలైన బలం అని పేర్కొంటూ, ప్రతి బూత్‌లో ఓటర్ల వివరాలు, స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమాచారం కార్యకర్తలకు పూర్తిగా తెలిసి ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం బూత్ వ్యవస్థ బలంగా కొనసాగాలని, అదే పార్టీ శాశ్వత విజయానికి పునాది అవుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం తెలుగుదేశం ద్వారానే సాధ్యమని, దేశం గర్వించేలా అమరావతి రాజధాని నిర్మాణం కొనసాగుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఆయన అనుభవం, దూరదృష్టితో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని కొనియాడారు. రానున్న కాలంలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం అని పేర్కొంటూ, వారి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక పార్టీ టిడిపి అని తెలిపారు. కార్యకర్తల అభ్యున్నతికి యువనేత నారా లోకేష్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ నిర్మాణం, ఇన్‌చార్జ్‌ల బాధ్యతలు, ఓటర్లతో నిరంతర సంబంధం, సోషల్ మీడియా వినియోగం, ఎన్నికల వ్యూహాలు వంటి అంశాలపై ఆయన విపులంగా వివరించారు. ప్రజల నమ్మకం గెలవడమే అసలైన విజయమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బలోపేతం చేయాలంటే క్రమశిక్షణ, సమన్వయం కీలకమని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్త కష్టానికి గుర్తింపు లభించేలా వ్యవస్థ ఉండాలని తెలిపా

## సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**బాపట్ల ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రజలది)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. మంగళవారం భట్టిప్రోలు మండలం సురేపల్లి గ్రామంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ ( ఏ ఎస్ ఎల్ ) నిర్వహించి పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రదేశాన్ని, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను, ప్రజా వేదిక, పార్టీ క్యాడర్ సమావేశ స్థలాలను ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని కూడా క్షుణ్ణంగా తనిఖీ చేసి, భద్రతా ప్రమాణాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించిన ఎస్పీ, పర్యటన విజయవంతానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి. నారాయణ, ఎస్‌ఎస్‌జి అధికారులు, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ పరిశీలన!..

స్పెషల్ ఆఫీసర్‌డఎం.పి.డి.ఓ, ఇమ్మానియల్!..



**వి.ఆర్.పురం,ఏప్రిల్7(ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామ చంద్రాపురం మండలం టేకులూరు గ్రామంలో అంగన్వాడీ సెంటర్ బిల్డింగ్ పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈపరిశీలనలో ఎం.పి.పి, కారం లక్ష్మీ,అధికారపార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**రూ.20 లక్షల రూపాయల శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నూతన దేవాలయం ఏర్పాటు**

**రామాపురం ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం,లోని కల్పనాయినచెరువు పంచాయతీలోని మూలపల్లి లో 20 లక్షల రూపాయల శ్రీవాణి ట్రస్ట్ విధులతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ స్వాముల ఆలయమును మంగళవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవాలయాలు గ్రామీణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. నూతన ఆలయ నిర్మాణంతో గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మరియు మండల టిడిపి నాయకులు చంద్రమౌళి, రేఖం బ్రదర్స్, సహాదేవా రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి మరియు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 18వ డివిజన్ బయనపల్లిలో రూ.32 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్** కడప నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ బయనపల్లిలో రూ.32 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కమలాపురం ఎమ్మెల్యే పూతా కృష్ణ చైతన్య రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్, స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు గంధం మోహన్ బాబు, ఇందిరానగర్ ఇంచార్జి సుభా రెడ్డి, గోపాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, బిట్టి అధినారాయణ ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ సీసీ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు వర్షాకాలంలో రోడ్ల సమస్యలు తగ్గించేలా పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

## లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండ్‌ను వెంటనే ప్రారంభించాలి

సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** ప్రజల సొమ్ముతో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌ను సంవత్సరాలుగా నిరుపయోగంగా వదిలేయడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరారు ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన బస్టాండ్‌ను ఉద్దేశపూర్వకంగా వాడుకలోకి తీసుకురాకపోవడం అనేది పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. అధికారులు కేవలం పేపర్‌లపై పనులు పూర్తయ్యాయని చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ప్రయాణికులు రోడ్ల పక్కనే ఎండలో, వర్షంలో నిలబడి బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన అన్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం కొనసాగిస్తే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా, బస్టాండ్‌లో ప్రజలకు అత్యవసరమైన మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడం తీవ్రమైన లోపమని పేర్కొన్నారు. వెంటనే శుభ్రంగా, ఉపయోగించగలిగే విధంగా ప్రజలకు అనుకూలంగా మరుగుదొడ్లు నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బస్టాండ్‌ను తక్షణమే ప్రారంభించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తామని, అవసరమైతే రోడ్డు రోకోలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వాన్ని కుదిపేస్తామని స్పష్టం చేశారు. ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు, ఆంజనేయులు, జగన్ బాబు, తదితరులు పాల్గొన్నారు

## పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం అందించిన టిడిపి నాయకులు డా. లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** రామాపురం మండలం హసనాపురం గ్రామానికి చెందిన శివరాణి -- వెంకటరమణ కుటుంబంలో జరుగుతున్న వివాహ వేడుక సందర్భంగా, టిడిపి నాయకులు డా. మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి తమ సొంత నిధులతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా ఈ సహాయాన్ని అందజేస్తూ, కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బయనపల్లిలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, కమిషనర్ రాకేష్ తక్షణ స్పందన



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ ఏప్రిల్ 07** చింతకొమ్మ దిన్నె మండలం లోని బయనపల్లి గ్రామంలో ప్రజల సమస్యలను ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, కడప కమిషనర్ రాకేష్ శ్రద్ధగా విన్నారు. స్థానికులు తెలిపిన ప్రతి సమస్యను అక్కడికక్కడే సంబంధిత అధికారులకు తెలియజేస్తూ త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏఎల్ కాలనీ తాగునీటి సమస్య, స్మశాన వాటికలో బోర్‌కు సంబంధించిన విద్యుత్ స్తంభాల సమస్య, అలాగే బయనపల్లిలో పగిలిపోయిన రహదారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజా ప్రతినిధుల పాలన

ప్రత్యేక అధికారులకే పాలనాపగ్గాలు...



**చాగలమర్రి , ఏప్రిల్ 7( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ప్రజా ప్రతినిధుల పాలన ముగియడంతో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ప్రత్యేక అధికారులను నియమించారు. చాగలమర్రి మండలంలోని 19 గ్రామపంచాయతీలలోని పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసిందని ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ తెలిపారు. మల్లె వేముల, గొట్లూరు, కల్వట్లపల్లె, బ్రాహ్మణ పల్లె, పెద్ద బోధనం, కే పి తండా, చిన్న వంగలి, పెద్ద వంగలి గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా మండల తాసిల్దార్ విజయకుమార్ ను నియమించడం జరిగింది. మేజర్ గ్రామపంచాయతీ అయినా చాగలమర్రి , ముత్యాలపాడు, గోడిగనూరు, నే లంపాడు, మద్దూరు, వనిపెంట, తోడేళ్లపల్లె, చిన్న భోదనం , గ్రామపంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ ను నియమించారు. ఈ మేరకు వారికి కేటాయించిన గ్రామాలలో బాధ్యతలను చేపట్టారు. అభివృద్ధి మంచినీటి కొరత, పరిపాలన సౌలభ్యం, తదితర విషయాలపై పర్యవేక్షణ జరుగుతుందని వారు తెలిపారు.

## మూలపల్లి ఎస్టి కాలనీ గ్రామస్థులకు త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**నూతన బోర్ వెల్ ను ప్రారంభించిన నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**



**రామాపురం ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** రామాపురం మండలం, కల్పనాయినిచెరువు గ్రామం,మూలపల్లి మరియు ఎస్ టి కాలనీ నందు త్రాగునీటి కోసం రూ.2.5 లక్షల నిధులతో నూతన బోర్ వెల్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా మాలపల్లి గ్రామంలో మంచినీటి సమస్య ఉందని ఆ గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో వెంటనే బోరు వేయించి మోటార్ బిగించి గ్రామానికి మంచి నీటిసరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మరియు టిడిపి సీనియర్ నాయకులు చంద్రమౌళి, శివారెడ్డి,రేఖం బ్రదర్స్,సహదేవ రెడ్డి మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** సందర్భంగా పామిడిలో జెండా ఎగరవేయడం జరిగింది. పామిడి పూజారి లక్ష్మీదేవి మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు అధ్వర్యంలో చేయటం జరిగింది. లి ఇ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు నాగేంద్ర, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్, , ఓబీసీ మోర్చ ఉపద్యక్షుడు మనోజ్, యువనాయకులు రాజశేఖర్ గౌడ్, దస్తకర్ పవన్ కుమార్, పోతుల నరేష్ యాదవ్ అలాగే చంద్ర నవీన్ మధు నరేంద్ర పాల్గొన్నారు.



# ఒంటికన్ను రాక్షసుడితో మెగా పోరాటం?

అగ్ర హీరో చిరంజీవి నుంచి రానున్న 'విశ్వంభర' సినిమా గురించి ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. సోషియో ఫాంటసీ అద్భుతంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఒంటికన్ను రాక్షసుడితో చిరంజీవి చేసే యుద్ధం హైలైట్‌గా ఉంటుందట. ఈ యాక్షన్ ఎపిసోడ్‌ని హాలీవుడ్ స్థాయిలో రూపొందించారని ఇన్‌సైడ్ టాక్. ఈ సినిమాలోని ప్రధాన ఆకర్షణలో ఈ ఎపిసోడ్ ఒకటని తెలుస్తున్నది. నిజానికి ఈ సినిమా ఈ సమ్మర్‌లోనే విడుదల కావాలి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం సమ్మర్ రేస్ నుంచి కూడా ఈ సినిమా తప్పుకున్నదని తెలుస్తున్నది. సీజీ వర్క్ బ్యాలన్స్ ఉండటం వల్ల ఇంకాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉందని సమాచారం. త్రిష కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మల్లిడి వశిష్ట దర్శకుడు. సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, నిర్మాణం: యూవీ క్రియేషన్స్.

# నన్ను, నా హీరోయిన్‌ను దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు



విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'ఒఎఐ'. ప్రదీప్ రంగనాథన్, కృతీ శెట్టి జంటగా నటించిన ఈ మూవీ ఏప్రిల్ 10 న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది. ఇక విడుదల సమయం దగ్గర పడుతున్న క్రమంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు చిత్ర బృందం. ఈ క్రమంలోనే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా విఘ్నేశ్ శివన్ ప్రొఫెనల్ లైఫ్‌తో పాటు పర్సనల్ లైఫ్‌పై కూడా ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'టాప్ లీగ్ డైరెక్టర్‌గా, ప్రతి హీరోకు ఫస్ట్ ఆప్షన్‌గా మారడం నా అతి పెద్ద కల. దాని కోసం నేను నా 100% ఎఫర్ట్ పెడుతున్నాను. మ్యూజిక్ విషయంలో అనిరుధ్ రవిచందర్ అందరికీ ఫస్ట్ ఛాయిస్ అయినట్టు, హీరోయిన్ విషయంలో నయనతారా టాప్‌లో ఉన్నట్టు, డైరెక్టర్స్‌లో ఎస్ఎస్ రాజమౌళి, ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగా లాంటి వారు తమ పీక్‌లో ఉన్నట్టు ఒక రోజు నేను కూడా ఆ స్థాయికి చేరుకుంటానని నమ్మకం ఉంది' అని తెలిపారు. అలాగే పర్సనల్ లైఫ్‌పై మాట్లాడుతూ.. 'మన పర్సనల్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తే ఏం వస్తుందని కొందరు ప్రశ్నిస్తుంటారు.



# ఆ హీరోయిన్‌పై వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చిన అనిల్ రావిపూడి

వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. దీంతో ఆయన నుంచి వచ్చే సినిమాల కోసం ఆడియన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ ఇయర్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈయన.. ఇప్పుడు మల్టీ స్టారర్ తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ మేరకు విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైన్మెంట్‌ను సిద్ధం చేస్తున్నాడు. ఈ కలయికలో సినిమా ప్రకటించినప్పటి నుంచే ఈ ప్రాజెక్టుపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. అంతే కాకుండా ఇందులో నటించే హీరోయిన్స్‌పై ఏదో ఒక న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. ఇందులో భాగంగానే కళ్యాణ్ రామ్ సరసన యంగ్ బ్యూటీ కృతీ శెట్టి హీరోయిన్‌గా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. తాజాగా ఒఎఐ ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఈ డైరెక్టర్ కృతీ శెట్టిని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'త్వరలో మనం సెట్‌లో కలుద్దాం. ఎలాగో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వా?ల్సిన అవసరం లేదు. ఇప్పటికే మనవాళ్లు రాసేశారు' అంటూ చెప్పుకొచ్చాడు. అంటే అనిల్ ప్రాజెక్టులో కృతి భాగం అయినట్లు చెప్పకనే చెప్పేశాడు మన డైరెక్టర్.

# సారా అర్జున్ ఎమోషనల్ పోస్ట్

ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని కలెక్షన్స్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. మార్చి 19న విడుదలైన ఈ చిత్రం తాజాగా భారత బాక్సాఫీస్ వద్ద ?1000 కోట్లు వసూలు చేసిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక ఈ సినిమాపై సక్సెస్‌పై తాజాగా సారా అర్జున్ ఎమోషనల్ నోట్ షేర్ చేసింది. 'నేను ఆదిత్య సార్‌ను మొదటిసారి కలిసినప్పుడు, ఆయన కళ్లలో ఒక ప్రత్యేకమైన మెరుపు కనిపించింది. ఆయన సినిమా కోసం ఏదో అద్భుతం చేస్తారని నాకు అర్థమైంది. ఈ ప్రయాణంలోని ప్రతి అడుగులో నేను ఆ అద్భుతాన్ని గ్రహిస్తూనే ఉన్నాను. అలాగే.. ఈ ప్రయాణంలో మనమందరం గమనించని శక్తులు, ఫ్రేమ్ బయట నిలబడిన అసంఖ్యాకమైన వ్యక్తులు ఈ సక్సెస్‌కు ఒక కారణం. దీంతో పాటు ఈ నౌకకు సారథి అయిన ఆదిత్య ధర్, ఆయన దర్శకత్వ బృందానికి, ఈ కలను ఇంత అద్భుతంగా తెరపైకి తీసుకురావడానికి అవిశ్రాంతంగా పనిచేసిన వారికి, మేము వెలుగులో నిలబడటానికి తుఫానులను తట్టుకున్న నిర్మాతలకు, నిర్మాణ బృందానికి అందరికి ఈ సక్సెస్ అంకితం. ఇంతటి ఆదరణ ఇస్తున్న ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు' అంటూ తెలిపింది సారా.



# ఇకపై సింగిల్‌గానే ఉంటా!

ప్రేమ, పెళ్లి విషయాల్లో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తుంటుంది అగ్ర కథానాయిక శృతిహాసన్. గతంలో డూడుల్ ఆర్టిస్టు శంతను హజారికాతో సుదీర్ఘ ప్రేమాయణం నడిపిందీ భామ. వారిద్దరూ పెళ్లిపీటలెక్కబోతున్నారనే వార్తలు కూడా వచ్చాయి. అయితే అనంతర పరిణామాల్లో ఈ జంట విడిపోయారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నటనపై దృష్టి పెట్టింది శృతిహాసన్. సెలెక్టివ్‌గా సినిమాల్ని ఎంచుకుంటున్నది. తాజా ఇంటర్వ్యూలో ఆమె తన బ్రేకప్ స్టోరీని పంచుకుంది. తాను ఇప్పటివరకు ఆరుసార్లు విఫల ప్రేమ అనుభవాల్ని చవిచూశానని, వాటివల్ల మానసిక సంఘర్షణకు లోనయ్యానని చెప్పింది. ప్రస్తుతం సినిమాలే ప్రపంచంగా ప్రశాంత జీవితం గడుపుతున్నానని, ఇక మీదట తాను ఒంటరిగానే ఉంటానని శృతిహాసన్ తెలిపింది. ప్రస్తుతం ఆమె మాటలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.





# ఆ హీరోను చూస్తే.. నాకు చాలా అసూయగా ఉండేది

కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొని తోటి నటుడు ప్రశాంత్ ఎదుగుదలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ఇటీవల ఆంధ్రప్రదేశ్ వెళ్ళాను. అక్కడ ఒక చిన్న పల్లెటూరిలో 'యూత్' మూవీ పోస్టర్ చూశాను. ఒక తమిళ సినిమాకు తెలుగులో కూడా ఇంతటి ఆదరణ లభించడం, అక్కడి యువత ఆ చిత్రాన్ని అంతలా ఓన్ చేసుకోవడం చూసి నాకు చాలా గర్వంగా అనిపించింది. దీనికి జీవీ ఒక ముఖ్య ఆధారం. మన సినిమాలు భాషా సరిహద్దులు దాటి వెళ్లడం నిజంగా గొప్ప విషయం" అని సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఒకప్పటి స్టార్ హీరో ప్రశాంత్ గురించి విశాల్ తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "నిజం చెప్పాలంటే, అప్పట్లో నాకు ప్రశాంత్ అంటే చాలా అసూయగా ఉండేది. మా చుట్టూ ఉన్న అమ్మాయిలందరూ అతన్ని ఒక రేంజ్‌లో ఆరాధించేవారు. అతనికి ఉన్న ఫాలోయింగ్ చూసి ముచ్చటగా అనిపించేది. అప్పట్లో ప్రశాంత్‌కు వరుసగా అవకాశాలు వచ్చేవి, పైగా ఆయన వరుసగా సిల్వర్ జూబ్లీ ఘనవిజయం సాధించిన చిత్రాలను అందించారు" అని విశాల్ పేర్కొన్నారు. తన సినీ ప్రయాణం గురించి చెబుతూ.. "ప్రశాంత్ చూడటానికి చాలా అందంగా ఉండేవాడు, అందుకే అతనికి త్వరగా అవకాశాలు వచ్చాయి. కానీ నా రంగు వల్ల నాకు అవకాశాలు రావడానికి చాలా సమయం పట్టింది. చాలా కాలం వేచి చూడాల్సి వచ్చింది" అని విశాల్ తన మనసులోని మాట బయటపెట్టారు. ప్రస్తుతం యువత సినిమాల పట్ల చూపిస్తున్న ఉత్సాహం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని విశాల్ అన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,